సాక్షి 24|7

జయశంకర్ భూపాలపల్లి

గురువారం
24-8-2017

అవార్డులు అందుకున్న సాక్షి ఫొటోగ్రాఫర్లు



హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో స్పీకర్ సిరికొండ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఫొటోగ్రాఫర్లు పెద్దపల్లి వరప్రసాద్ (వరంగల్), గోవర్ధనం వేణుగోపాల్ (జనగామ)

- 16లో▸



మహా నిర్లక్ష్యం!

మేడారం జాతరపై పట్టింపులేని ప్రజాప్రతినిధులు

- గడువు సమీపిస్తున్నా.. మొదలుకాని పనులు
- పేరుకు అంతర్జాతీయ స్థాయిలో ప్రకటనలు
- రాష్ట్రస్థాయి పండుగకు కానరాని యాక్షన్ ప్లాన్
- జయశంకర్ జిల్లా స్థాయికే పరిమితమైన జాతర ఏర్పాట్లు
- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం
- పట్టించుకోని ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు కడియం, చందూలాల్


సాక్షి, వరంగల్ :

అంతర్జాతీయ స్థాయిలో మేడారం జాతరను నిర్వహిస్తాం.. వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులను జాతరకు ఆహ్వానిస్తామని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ 2017 జూన్ 8న హైదరాబాద్‌లో జరిగిన మేడారం జాతర సమీక్ష సమావేశంలో ప్రకటించారు. రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు కనీసం ఉమ్మడి జిల్లా స్థాయిలో జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించలేదు. మరోవైపు డిప్యూటీ సీఎం శ్రీహరి జాతర

- మిగతా 2లో▸



ఏరియాకు ఎన్నికల కళ



- భూపాలపల్లిలో రాజుకుంటున్న గుర్తింపు సంఘం ఎలక్షన్ వేడి
- జిల్లాలో మూడు సంఘాల మధ్య ప్రధాన పోటీ
- గెలుపు కోసం ప్రణాళికలు, వ్యూహాలు
- గత ఎన్నికలతో పోలిస్తే తగ్గిన కార్మికుల సంఖ్య

- వివరాలు 2లో▸

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి.. సెల్ఫీ తీసి పంపించండి..

రసాయన పదార్థాలతో తయారుచేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయకచవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించండి. మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 90102 00249 నంబర్‌కు వాట్సాప్ చేయండి. మీ పేరు, చిరునామా కూడా పంపండి. ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.



వాట్సాప్ నంబర్ : 9010200249

చెరువుకు నీరు చేరేదెలా?

- అడ్డంగా కట్టలు నిర్మించిన గొత్తికోయలు
- 300 ఎకరాలకు అందని సాగునీరు
- ఇబ్బందులు పడుతున్న రెండు గ్రామాల రైతులు

- 7లో▸

'బొగత' సిబ్బందిపై పర్యాటకుల దాడి

మద్యం బాటిళ్లను తీసుకెళ్లకుండ అడ్డుకున్నందుకు దౌర్జన్యం

- 3లో▸

సీఐటీయూ రాష్ట్ర కమిటీలో పలువురికి చోటు


కంపేటి రాజయ్య


మోత్కూరి రాజయ్య


వంగాల రామస్వామి

కోల్‌బెల్ట్: సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన పలువురికి స్థానం దక్కింది. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు ఈ నెల 21, 22 తేదీల్లో గోదావరిఖనిలో జరగగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. భూపాలపల్లి నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంపేటి రాజయ్య, రాష్ట్ర కార్యదర్శిగా మోత్కూరి రాజయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా వంగాల రామస్వామి, కార్యవర్గ సభ్యులుగా ఉండేటి రామస్వామి, తోట రమేష్, వాసం రాములు, ఎండీ మజారోద్దిన్‌కు అవకాశం కల్పించారు.

గుమ్మడిదొడ్డి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

వాజేడు(భద్రాచలం): మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి హరినాథ్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ కే.రాజేంద్రప్రసాద్ తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు మోడల్ పంచాయతీలో ఓడీఎఫ్ పనుల్లో నిర్లక్ష్యంగా ఉన్నందుకు సస్పెండ్ అయినట్లు వెల్లడించారు. క్రమశిక్షణ ప్రొసిండింగ్స్ ముగిసేవరకు హరినాథ్ సస్పెన్షన్‌లోనే ఉండనున్నట్లు తెలిపారు.

నక్సల్స్ ప్రాబల్య ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

రహదారుల నిర్మాణానికి రూ.1300 కోట్లు

మహదేవపూర్(మంథని): రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద ప్రాబల్య ప్రాంతాల అభివృద్ధి పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు తెలిసింది. తీవ్రవాదుల ప్రభావం ఉన్న పూర్వపు జిల్లాల్లో రహదారుల నిర్మాణానికి రూ.1300 కోట్లు మంజూరు చేసినట్లు సమాచారం. పాత జిల్లాలు వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలను వామపక్ష తీవ్రవాద జిల్లాలుగా కేంద్ర హోంశాఖ గుర్తించింది. ఈ నాలుగు జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లో పోలీసు వాహనాలు తిరిగేందుకు రహదారులు నిర్మించాలని నిర్ణయించారు. అయితే ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1300 కోట్లతో చేపట్టే రహదారులన్నీ దట్టమైన రిజర్వు ఫారెస్ట్‌లో ఉండడంతో అటవీశాఖ అనుమతులు లభించాల్సింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర అడవుల మంత్రిత్వశాఖకు అనుమతులు కోరుతూ లేఖ రాసింది. సుమారు 1200 కి.మీ. వరకు రిజర్వ్ ఫారెస్టులో రహదారులు నిర్మించాల్సి ఉంది. ఇందులో కొన్నిరోడ్లు రోడ్లు భవనాల శాఖ, మరికొన్ని రోడ్లు పంచాయతీరాజ్ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ పనులను చేపట్టే అవకాశాలున్నాయి. దీంతో మారుమూల అటవీ గ్రామాలకు రహదారి సౌకర్యం మెరుగవుతుందని ఏజెన్సీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

‘ఏరియా’కు ఎన్నికల కళ

భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ఎన్నికల కళ వచ్చింది. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నగారా సోమవారం మోగడంతో భవిష్యత్ వ్యూహాలపై కార్మిక సంఘాల కసరత్తు మొదలైంది. గెలుపు కోసం వివిధ సంఘాల నాయకులు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు. ఇంతకాలం స్తబ్దుగా ఉన్న సంఘాల కార్యాలయాల్లో నాయకులు, కార్మికులతో సందడి నెలకొంది. 2012 ఎన్నికల్లో భూపాలపల్లి ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా టీబీజీకేఎస్ జెండా ఎగురవేయగా, గతంలో గెలుపొందిన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ఈ ఎన్నికల్లో గెలుపొందేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.

మూడు సంఘాల మధ్య ప్రధాన పోటీ..

భూపాలపల్లి ఏరియాలో కేటీకే 1, కేటీకే 5, కేటీకే 6, కేటీకే లాంగ్‌వాల్ ప్రాజెక్ట్, ఓసీపీ 1, ఓసీపీ–2 ప్రాజెక్టులు ఉన్నాయి. ఆయా గనుల్లో పనిచేసే కార్మికులు 2012లో 7,113 ఉండగా ప్రస్తుతం 6,900 మంది ఉన్నారు. కార్మికుల బదిలీలు, ఉద్యోగ విరమణ కారణంగా గత ఎన్నికలతో పోలిస్తే 213 ఓట్లు తగ్గాయి. భూపాలపల్లి ఏరియా ఏర్పడినప్పటి నుంచి ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు రెండు పర్యాయాల చొప్పున ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందగా, గత ఎన్నికల్లో 2012లో టీబీజీకేఎస్ గెలుపొందింది. ప్రాతినిధ్య గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజేకేఎస్‌ను ఓడించి పూర్వ వైభవాన్ని తెచ్చుకునేందుకు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ప్రయత్నిస్తున్నాయి. దీంతో ఈ ఎన్నికల్లో భూపాలపల్లి ఏరియాలో మూడు కార్మిక సంఘాల మధ్య ప్రధాన పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సింగరేణి సంస్థ వ్యాప్తంగా 11 ఏరియాలు ఉండగా గత ఎన్నికల్లో రెండు చోట్ల హెచ్‌ఎంఎస్ ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందింది. అదే బలాన్ని భూపాలపల్లిలో ప్రదర్శించేందుకు ఆ సంఘం కూడా ప్రయత్నం చేస్తుంది. అలాగే రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ జాతీయ నాయకులు ఆలోచిస్తున్న నేపథ్యంలో సింగరేణి ఎన్నికలపై దృష్టి సారించే అవకాశాలు ఉన్నట్లు అవగతమవుతోంది.


ఏఐటీయూసీ కార్యాలయం వద్ద నాయకుల సందడి

గెలుపే ధ్యేయంగా..

గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కార్మిక సంఘాలు ముందుకు సాగుతున్నాయి. ఎన్నికలకు 42 రోజులు మాత్రమే గడువు ఉండటంతో సంఘాల పెద్దలు వ్యూహాలు, ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వివిధ కార్మిక సంఘాల్లో ఉన్న ముఖ్యనాయకులు, తటస్థులను తమవైపు రప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతిరోజు ఏర్పాటు చేస్తున్న సమావేశాలతో సంఘం కార్యాలయాల వద్ద సందడి నెలకొంది. గత ఎన్నికల్లో వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణ హామీతో టీబీజీకేఎస్ గెలుపొందింది. అయితే కోర్టు కేసుల నేపథ్యంలో ఆ హామీ నెరవేరలేదు. దీంతో టీబీజీకేఎస్ వైఫల్యాలను, ఆ సంఘంలోని వర్గపోరును మిగిలిన సంఘాలు ప్రచార అస్త్రాలుగా వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మొత్తానికి నాయకులు తమ సంఘాల గెలుపు కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు నిమగ్నం కావడంతో భూపాలపల్లిలో ఎన్నికల వాతావరణం నెలకొంది.


ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నాయకుల సమావేశం

భూపాలపల్లి ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందిన సంఘాలు

1998 - ఏఐటీయూసీ
2001 - ఐఎన్‌టీయూసీ
2003 - ఐఎన్‌టీయూసీ
2007 - ఏఐటీయూసీ
2012 - టీబీజీకేఎస్

భూపాలపల్లి ఏరియాలో కార్మిక ఓటర్లు..
2012లో 7,113
2017లో 6,900

ఆర్టీసీలో ఇంధన పొదుపు అవార్డులు

హన్మకొండ: ఇంధన ఆర్టీసీ వరంగల్ రీజియన్‌కు అవార్డులు వచ్చాయి. అత్యుత్తమ పని తీరు కనబరిచిన కార్మికులను అశోక్ లేలాండ్ కంపెనీ అవార్డులకు ఎంపిక చేసింది. అశోక్ లేలాండ్ బస్సు ఇంజన్‌లో విడిభాగాలు మార్చకుండా అత్యధిక ఇంధన పొదుపు (కేఎంపీఎల్) సాధించిన బస్సులను ఎంపిక చేశారు. ఈ బస్సుల నిర్వహణ బాధ్యతలను చూస్తున్న అధికారులు, ఉద్యోగులు, కార్మికులను గుర్తించారు. ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లో 981 బస్సులున్నాయి. ఇందులో 230 అద్దె బస్సులు, 751 ఆర్టీసీ సొంత బస్సులున్నాయి. ఆర్టీసీ సొంత బస్సుల్లో అశోక్ లేలాండ్ కంపెనీకి చెందిన 84 బస్సులు ఇంధన పొదుపు సాధించాయి. వీటి నిర్వహణ చూసిన 168 మంది కార్మికులను ఆ కంపెనీ అవార్డులకు ఎం పిక చేసింది. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎండీ జీవీ.రమణారావు అవార్డులు అందజేశారు. ఆర్టీసీ ఈడీలు రవీందర్, పురుషోత్తం, వరంగల్ అర్బన్ డివిజనల్ మేనేజర్ జి.రాములు, అశోక్ లేలాండ్ కంపెనీ అధికారులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

- ఇంజన్‌లో ఎలాంటి మార్పులు చేయకుండా పొదుపు
- వరంగల్ రీజియన్‌లో 84 బస్సులకు మార్చని విడిభాగాలు
- 168 మందికి అవార్డులు ప్రదానం చేసిన ఆర్టీసీ చైర్మన్

వరంగల్ రీజియన్‌లో ఆర్టీసీ బస్సులు, అవార్డులు అందుకున్న వారి వివరాలు...

డిపో పేరు సంస్థ	మొత్తం బస్సులు	అవార్డుకు ఎంపికైన బస్సులు	అవార్డుకు ఎంపికైన కార్మికులు
వరంగల్–1	101	13	26
వరంగల్–2	99	20	40
హన్మకొండ	102	10	20
జనగామ	96	9	18
పరకాల	82	9	18
నర్సంపేట	79	6	12
తొర్రూరు	69	4	8
మహబూబాబాద్	57	4	8
భూపాలపల్లి	66	9	18

మహా నిర్లక్ష్యం!

▶మొదటిపేజీ తరువాయి

ఏర్పాట్లపై అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మేడారం జాతరకు సంబంధించి ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న తీరుకు పొంతన ఉండడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏదీ సమన్వయం..

2018 జనవరి 31 నుంచి ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను నిర్వహించాలని పూజారులు నిర్ణయించారు. రాష్ట్రస్థాయి పండుగగా గుర్తింపు పొందిన ఈ జాతరకు కోటిమందికి పైగా భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జాతరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు సైతం కేటాయించింది. కానీ.. ఈ నిధులతో చేపట్టాల్సిన పనులపై ఎవరూ దృష్టి సారించడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఇంతవరకు పూర్తి స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు. పేరుకు రాష్ట్ర స్థాయి పండుగ అయినా.. ఇప్పటివరకు జాతర పనుల ఎంపిక, ప్రతిపాదనలు అన్నింటినీ జయశంకర్ జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి, జాయింట్ కలెక్టర్ అమయ్‌కుమార్‌లే పర్యవేక్షిస్తున్నారు. ఒకే ఒక్కసారి 2017 జూన్‌లో సచివాలయంలో మంత్రి చందూలాల్ సమీక్షించారు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులెవరూ జాతరను పట్టించుకోలేదు. దీంతో వివిధ శాఖల మధ్య సమన్వయం లోపిస్తోంది. ఉదాహరణకు జాతర సందర్భంగా ఆర్టీసీ సంస్థ కనీసం నాలుగువేల బస్సులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. జయశంకర్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఇప్పటివరకు జరిగిన జాతర ఏర్పాట్ల సమీక్షలో భూపాలపల్లి డిపో మేనేజర్ ఒక్కరే పాల్గొన్నారు. నాలుగు వేల బస్సులు అవసరమైన చోట 67 బస్సులు ఉన్న డిపో మేనేజర్ ఎంత మేరకు పాలనాపరమైన నిర్ణయాలు తీసుకుంటారనే ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు జయశంకర్ జిల్లా యంత్రాంగంతో సంబంధం లేకుండా ఆర్టీసీ వరంగల్ రీజనల్ అధికారులు జాతర సన్నాహకాలు చేస్తున్నారు. ఇదే తరహాలో ఎన్పీడీసీఎల్, మైనర్ ఇరిగేషన్, గ్రామీణ నీటిపారుదల తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనుల్లో సమన్వయం లోపిస్తోంది.

మళ్లీ అదేతంతు..

మేడారం జాతరను రాష్ట్ర పండుగగా 1996లో గుర్తించారు. అప్పటినుంచి జాతర నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత జాతరకు నిధుల కేటాయింపు పెరిగింది. గడిచిన మూడు జాతరల సందర్భంగా రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించి భక్తుల సౌకర్యార్థం పనులు చేపడుతున్నారు. ప్రతిసారీ జాతరకు రెండు నెలల ముందు పనులు ప్రారంభించి హడావుడిగా పూర్తి చేస్తున్నారు. దీంతో పనుల నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి. ఈ సారి జాతరకు ఏడాది ముందుగానే పనులు చేపడతామని గతంలోనే ప్రకటించారు. జాతర పనులను వినూత్నంగా, పక్కాగా చేపట్టేందుకు 2017 జనవరిలో జయశంకర్ జిల్లా అధికారులు శమరిమలైలో స్టడీ టూర్ చేశారు. నెల రోజుల తర్వాత నివేదిక సమర్పించారు. ఆ తర్వాత సమీక్ష మీద సమీక్షలు తప్ప పనులు ముందుకు సాగలేదు. అంచనాల రూపకల్పన దశను దాటుకుని పనులు ముందుకు సాగడం లేదు. అంచనాలు రూపొందించి, టెండర్లు ఆహ్వానించి, అగ్రిమెంట్లు పూర్తి చేసుకుని పనులు మొదలుపెట్టే సమయానికి జాతర తేదీ సమీపిస్తుంది. దీంతో నాణ్యత పట్టించుకోకుండా ఎప్పటిలాగే హడావుడిగా పనులు చేపట్టే అవకాశం ఉంది.

ఇప్పటికైనా..

కోటి మందికి పైగా వచ్చే భక్తులకు సౌకర్యాలు.. రూ.100 కోట్లతో చేపట్టే పనుల నాణ్యత వంటి అంశాలను ఇప్పటికైనా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు పట్టించుకోవాలని భక్తులు కోరుతున్నారు. కేవలం ప్రకటనలతో సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అంటున్నారు. వారి మాట ఎలా ఉన్నా.. జాతర గడువు సమీపిస్తున్నందున వివిధ శాఖలను సమన్వయం చేసి పనులు వేగంగా, నాణ్యతతో జరిగేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పూజ కోసం వెళ్లి.. ప్రాణాపాయస్థితిలోకి..

- భద్రకాళి దేవస్థాన ప్రాంగణంలో ప్రమాదం
- భక్తులపైకి దూసుకెళ్లిన నూతన వాహనం
- ఆరుగురికి గాయాలు.. బాలుడి పరిస్థితి విషమం


ప్రమాదానికి కారణమైన నూతన వాహనం


ధ్వంసమైన ద్విచక్రవాహనాలు


చికిత్స పొందుతున్న రెండేళ్ల బాలుడు

ఎంజీఎం:

భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం వచ్చిన ఓ కుటుంబంలో విషాదం నెలకొంది. వివరాల ప్రకారం.. హన్మకొండకు చెందిన పరుచూరి శివాజీ అనే వ్యక్తి బ్రీజా నూతన వాహనాన్ని కొనుగోలు చేసి భద్రకాళి దేవస్థానానికి నూతన వాహనాన్ని బుధవారం పూజ కోసం తీసుకువచ్చారు. వాహనపూజ నిర్వహించిన అనంతరం యాజమాని శివాజీ డ్రైవింగ్ చేయడంతో ఒక్కసారి వాహనం దూసుకెళ్లింది. దీంతో అక్కడే భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకుని నిలుచున్న భూపాలపల్లి మండల కేంద్రానికి వీరన్న, గోపి, ప్రశాంత్, ప్రవళిక, రెండు సంవత్సరాల బాలుడు శౌరిత్‌తో పాటు యాచకురాలు చంద్రమ్మను వాహనం ఢీకొట్టింది. అంతేకాకుండా ఈ ఘటనలో రెండు ద్విచక్రవాహనాలు ధ్వంసం కావడంతో పాటు మరో నూతన వాహనం సైతం ధ్వంసమైంది. ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైనా ఐదుగురితో పాటు బాలుడిని స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు మట్టెవాడ సీఐ రవికుమార్ తెలిపారు.

మిన్నంటిన రోధనలు..

ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వ్యక్తులకు గాయాలు కావడంతో ఎంజీఎం ఆస్పత్రికి తరలివచ్చిన బంధుమిత్రుల రోధనలు మిన్నంటాయి.

విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి


మృతుడు రాములు

మొగుళ్లపల్లి(భూపాలపల్లి): విద్యుదాఘాతంతో ఒక వృద్ధుడు మృతిచెందాడు. ఈ సంఘటన జయశంకర్ జిల్లాలోని మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామశివారైన పాత ఇస్సిపేట గ్రామంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పుట్ట రాములు(65) అనే వ్యక్తి తనకు ఉన్న 20 గుంటల భూమిలో నాటువేశాడు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం పొలానికి నీరు పెట్టడానికి వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి మోటారు స్విచ్ ఆన్ చేయగా మోటారు పని చేయలేదు. దీంతో స్టాటర్‌కు వచ్చే కరెంట్ వైరును రిపేరు చేస్తుండగా విద్యుత్‌షాక్ తగలడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య సారమ్మ ఉంది.

గొర్రెలను విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు

కేసముద్రం: ప్రభుత్వం సబ్సిడీ కింద ఇచ్చిన గొర్రెలను అక్రమంగా మరో వ్యక్తితో బేరం కుదుర్చుకుని, వాహనంలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన మండలంలోని మహాముద్‌పట్నం గ్రామ శివారు మూడావత్‌తండాలో బుధవారం జరిగింది. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహాముద్‌పట్నం గ్రామానికి చెందిన తొగరి నవీన్, తొగరి ఐలయ్య, యాకబోయిన వెంకన్నలకు ఇటీవల ప్రభుత్వం గొర్రెల పథకంలో భాగంగా గొర్రెలను పంపిణీ చేసింది. కాగా, ఆ ముగ్గురికి ఒక్కొక్కరిగా 20 చొప్పున వచ్చిన మొత్తం 60 గొర్రెలను జత రూ.7వేల చొప్పున తిరుమలగిరికి చెందిన శ్రీశైలం అనే వ్యక్తితో బేరం కుదుర్చుకున్నారు. ఈ మేరకు మూడావత్‌తండా నుంచి టాటా ఏస్ వాహనంలో గొర్రెలను ఎక్కించి తరలిస్తుండగా సమాచారం మేరకు ఎస్సై పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకున్నారు. గొర్రెలను స్వాదీనం చేసుకున్న పోలీసులు పశువైద్యాధికారులకు అప్పగించారు. గొర్రెలను విక్రయిస్తున్న ముగ్గురు, కొనుగోలుకు యత్నించిన వ్యక్తితో పాటుగా, డ్రైవర్ రాజశేఖర్(తిరుమలగిరి)లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాలుడిపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్


లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్ చూపిస్తున్న సీఐ రాజయ్య

గార్ల: 12 ఏళ్ల బాలుడిపై వసతిగృహంలో ఉంటున్న కాంట్రాక్ట్ కుక్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు ఆ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు బయ్యారం ఇన్‌చార్జి సీఐ ఎ.రాజయ్య తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ బయ్యారం మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతిగృహంలో చదువుకుంటున్న 12 ఏళ్ల మైనర్ బాలుడిని, అదే వసతిగృహంలో కాంట్రాక్ట్ కుక్‌గా పనిచేస్తున్న సూర్ణపాక రాము గత 15 రోజుల నుంచి లైంగిక వేధింపులకు పాల్పడుతూ బాలుడిని చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. వసతిగృహంలో రాత్రి సమయంలో కుక్ పెడుతున్న చిత్రహింసలు తట్టుకోలేక ఈ విషయాన్ని బాలుడు తండ్రికి తెలియజేశాడు. కాగా, 29 సంవత్సరాలు దాటినా కుక్ నేటికీ వివాహం చేసుకోలేదు. బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు కుక్ రాముపై ఫోక్సోయాక్ట్ కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్డుకు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సీహెచ్ వంశీధర్, హెడ్ కానిస్టేబుల్ ములుకూరి వెంకట్‌రెడ్డి, ఆనందరావు, యాకూబ్‌పాషా, అనిల్, సూత్రపు శ్రీను, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం కూల్చిన కేసులో ఏడుగురికి జైలు

శాయంపేట(భూపాలపల్లి): మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం కూల్చివేసిన కేసులో బుధవారం సాయంత్రం ఏడుగురికి రెండేళ్లపాటు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధించినట్లు కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు. 2014లో టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కార్యాలయానికి రంగులు వేసే క్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో గ్రామసర్పంచ్‌తో పాటు మరో ఆరుగురికి గొడవ జరిగింది. దీంతో గట్లకానిపర్తి గ్రామానికి చెందిన సర్పంచ్ వైనాల విజయతో పాటు ఆమె భర్త వైనాల కుమారస్వామి, చిలుక గోపి, ఒంటేరు రవి, తప్పట్ల మొగిలి, బొమ్మకంటి చంద్రమౌళి, బొమ్మకంటి మహేందర్ పార్టీ కార్యాలయాన్ని కూల్చివేసారు. దీంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. బుధవారం కేసు ట్రయల్‌కు రాగా కోర్టు కానిస్టేబుల్ సాక్షులను ప్రవేశపెట్టగా ప్రభుత్వ న్యాయవాధి కె.మురళీధర్ కేసును వాధించారు. పరకాల సివిల్‌కోర్టు జడ్జి బానోతు హుస్సేన్ సర్పంచ్‌తో సహా ఏడుగురికి రెండేళ్ల పాటు జైళు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున జరిమానా విధించారు. కాగా, వారు శిక్షపై అప్పీల్ చేసుకునేందుకు నెల పాటు పూచికత్తుతో బయటికి వచ్చారు.

ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

గ్రామంలో మిన్నంటిన రోదనలు


రాజు మృతదేహం

గణపురం(భూపాలపల్లి): గణపురం మండలం చెల్పూరు గ్రామానికి చెందిన గుండారపు రాజు(31) కేజ్‌వీల్స్ ట్రాక్టర్ బోల్తాపడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ యజమాని అన్నం సారంగపాణి కథనం ప్రకారం.. బుధవారం ఉదయం తమ డ్రైవర్ రాజు చెల్పూరు గ్రామానికి చెందిన ఈసంపెల్లి సారయ్య పొలాన్ని కేజ్‌వీల్స్‌తో దున్ని తిరిగి వస్తుండగా సాగు కాలువ దాటే క్రమంలో ట్రాక్టర్ ఒక్కసారిగా బోల్తాపడగా రాజు ట్రాక్టర్ కింద పడిపోయాడు. అక్కడే వున్న తాను వెంటనే అరుపులు వేయడంతో సమీపంలో పని చేస్తున్న మరికొందరు అక్కడికి వచ్చి వెంటనే చెల్పూరులో వున్న జేసీబీని తీసుకొచ్చి ట్రాక్టర్‌ను భయటకు తీయడంతో రాజు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించామన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించారు. కాగా, మృతుడికి భార్య లక్ష్మి, కూతురు కావ్య(5)కుమారుడు చరణ్(3)లు ఉన్నారు. మృతుడికి ఇద్దరు చిన్నపిల్లలు ఉండడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

'బొగత' సిబ్బందిపై పర్యాటకుల దాడి

స్టేషన్‌లో కేసు నమోదు


పోలీసులకు వివరాలు తెలియజేస్తున్న పర్యాటకులు


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న సిబ్బంది

వాజేడు(భద్రాచలం):

ప్రధాన పర్యాటక ప్రాంతమైన బొగత జలపాతం బుధవారం ఘర్షణతో అట్టుడికింది. పర్యాటకులు ఒకవైపు, అటవీ శాఖ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది మరోవైపు ఉండి దాడులు చేసుకున్నారు. ఈ ఘటనపై వాజేడు ఇన్‌చార్జి రేంజర్ డోలి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. వరంగల్ నగరంలోని పాపయ్యపేట చమన్‌కు చెందిన 20 మంది బొగత జలపాతాన్ని వీక్షించడానికి మండల పరిధిలోని చీకుపల్లికి బుధవారం వచ్చారు. గేట్ వద్ద సందర్శన టికెట్లను తీసుకుంటుండగా ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది వారు తీసుకొచ్చిన రెండు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో వాహనంలో మద్యం ఉండటంతో సిబ్బంది మద్యం లోపలికి తీసుకెళ్లవద్దని వారించారు. అక్కడ మాటామాటా పెరిగి దుర్భాషలాడుకున్నారు. విధుల్లో ఉన్న ఎఫ్‌బీఓ బానోత్ హుస్సేన్, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది గొంది బాలకృష్ణ, పూసం వెంకటేష్, పూసం శివనాథ్‌పై పర్యాటకులు జి.సంతోష్, ఎం.భరత్, ఎన్.రవికుమార్, ఎస్.కరణ్, కె.సతీష్, జి.అజయ్ దాడికి పాల్పడ్డారు. దాడికి గురైన సిబ్బంది ఫోన్ ద్వారా రేంజర్ శంకర్‌కు సమాచారమిచ్చారు. వారిని లోపలికి అనుమతించండని... తాను వస్తున్నానని చెప్పడంతో వారిని లోపలికి అనుమతిచ్చారు. అనంతరం బొగత సందర్శనకు వెళ్లి తిరిగొచ్చే సమయంలో ఇన్‌చార్జి రేంజర్ శంకర్ దాడికి పాల్పడిన వారిని వాజేడు పోలీస్‌స్టేషన్‌కు తరలించి దాడికి గురైన వారితో కేసు పెట్టించారు. దీనిపై వాజేడు ఎస్సై కేసు నమోదు చేసి విధులను ఆటంకపర్చడంతో పాటు దౌర్జన్యానికి పాల్పడడం, మద్యం తాగడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పర్యాటకులు మాత్రం తాము టికెట్లను కొనుగోలు చేసే సమయంలో అధికమొత్తంలో నగదు అడిగారని, దీంతోనే ఘర్షణ జరిగిందని చెబుతున్నారు.

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య

కాజీపేట అర్బన్: భార్యతో గొడవపడిన భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బుధవారం వడ్డేపల్లిలో చోటు చేసుకుంది. సుబేదారి ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ కథనం ప్రకారం.. సుబేదారి పరిధిలోని వడ్డేపల్లికి చెందిన మట్టెపల్లి దేవేందర్ (50) జిరాక్స్ సెంటర్ నిర్వహించుకుంటూ జీవనం గడిపేవాడు. ఇటీవల జిరాక్స్ సెంటర్‌ను మూసివేసి ఇంట్లోనే ఉంటున్నాడు. భార్య శ్రీదేవితో తరచూ గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో బుధవారం గొడవ తారాస్థాయికి చేరుకుని భార్య శ్రీదేవిని ఇనుప రాడ్‌తో కొట్టాడు. దీంతో ఆమె తలకు బలమైన గాయాలు, చెయ్యి విరిగిపోవడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా, తన భార్య మృతి చెందుతుందని భావించిన దేవేందర్ భయంతో ఇంట్లోనే సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు రేవంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గిరిజన విశ్వవిద్యాలయం కోసం కృషి చేస్తున్నా

- తప్పుడు ప్రచారం నమ్మొద్దు
- ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్

మహబూబాబాద్: తాను ఆచార్యులుగా పని చేసిన కాలం నాటి నుంచి గిరిజన విశ్వవిద్యాలయం కోసం పాటు పడుతున్నానని ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన జనాభాను దృష్టిలో పెట్టుకొని తెలంగాణలోనే ఏర్పాటు చేయాలని ఉమ్మడి రాష్ట్రంలోనే ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందని వివరించారు. ఆనాడే విశ్వవిద్యాలయం విషయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక విభజన చట్టంలో రాష్ట్రంలో నెలకొల్పాల్సిన ఉక్కుపరిశ్రమ, గిరిజన విశ్వవిద్యాలయం తదితర వాటిపై కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదని విమర్శించారు. గత కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో గిరిజన విశ్వవిదాలయం ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆంధ్రాపాలకులు అడ్డుకున్నారన్నారు. సీఎం సహకారంతో తెలంగాణలో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు తన వంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. మానుకోట నుంచి గిరిజన విశ్వవిద్యాలయం తరలిస్తున్నారనే జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం కోసం పాటుపడుతున్న నాటోదిష్టి బోమ్మ దహనం చేయడం శవయాత్రలు నిర్వహించడం భావ్యం కాదన్నారు. తనపై రాజకీయకుట్ర జరుగుతుందని, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని తెలిపారు.

అవినీతి, అక్రమాలకు నిలయంగా మార్చారు..



ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న పొన్నాల లక్ష్మయ్య, గండ్ర

- తెలంగాణలో వారసత్వపు దోపిడీ
- చరిత్ర హీనుడిగా మారొద్దు
- మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ధ్వజం

వరంగల్: తెలంగాణ రాష్ట్రాన్ని అవినీతి, అక్రమాలు, మోసాలకు నిలయంగా మార్చిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ పీసీసీ అధ్యక్షుడు, పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పొన్నాల లక్ష్మయ్య అన్నారు. హన్మకొండ రాంనగర్‌లోని ఆయన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. చేయని పనులు తాము చేసుకున్నట్లు చెప్పుకోవడంలో సీఎం కేసీఆర్‌తో పాటు ఆయన వారసత్వపు నాయకులు ముందంజలో ఉన్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ తోచిన విధంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల న్యాయస్థానాలు 50 సార్లు మొట్టికాయలు వేసినా ఆయనలో మార్పు రాలేదన్నారు. మూడేళ్లలో ఇచ్చిన హామీలు బూటకమని ఆరోపించారు. ఆర్టీసీలో మూడు దశల్లో ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని కాంగ్రెస్ హయాంలోనే 2013లో ప్రారంభమయిందని తెలిపారు. చరిత్ర హీనుడిగా మారొద్దని కేసీఆర్‌కు సూచించారు. తెలంగాణ పోలీస్ అకాడమీకి రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి పేరు పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 14 మార్చి 2013లోనే జీఓను జారీ చేసిందని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన రెడ్డి హాస్టల్ భవన నిర్మాణ శంకుస్థాపనలో టీఆర్‌ఎస్ ప్రభుత్వమే తెలంగాణ పోలీస్ అకాడమీకి పెట్టిందని సీఎం కేసీఆర్ ప్రకటించడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఉద్యమ సమయంలో ఫాం హౌస్‌లో వ్యవసాయం చేస్తున్న ఫొటోలను ఇప్పుడు సీఎంగా వ్యయసాయం చేస్తున్నాడని ఆయన కొడుకు ఐటీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ ట్వీట్ చేయడం సరికాదన్నారు. ఆయన పోస్ట్ చేసిన ఫొటోలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ఉన్న విషయాన్ని గమనించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సాగుతున్న నిరంకుశ, నియంతృత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు.

టీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే వరంగల్ నగరం దశ తిప్పుతామని ప్రగల్బాలు పలికిన టీఆర్‌ఎస్ నేతలు ఇప్పటి వరకు హామీలే తప్పా ఇచ్చింది ఏమి లేదని పీసీసీ అధికార ప్రతినిధి గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. భూగర్భ డ్రెయినేజీలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పరిస్థితేమిటని ప్రశ్నించారు. 2013లో సర్వే చేసి డీపీఆర్ సిద్ధం చేసినా నేటి వరకు మాస్టర్ ప్లాన్‌ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే ఆరోగ్యం, పీసీసీ కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, బీసీ సెల్ నాయకులు మోడం శ్రీధర్‌గౌడ్, బట్టి శ్రీను, ఈవీ.శ్రీనివాసరావు, లక్ష్మారెడ్డి, మండల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు

- తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నర్సన్న



మాట్లాడుతున్న ముడుపు నర్సన్న

భీమదేవరపల్లి(హుస్నాబాద్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని విస్మరించాయని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడుపు నర్సన్న అన్నారు. మండలంలోని ముల్కనూర్‌లో తెలంగాణ రైతాంగ సమితి జిల్లా స్థాయి సమావేశం హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు సిద్దమల్ల శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నర్సన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి పెట్టుబడి రాయితీని కౌలు రైతులకు సైతం అందించాలన్నారు. భూ పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చాక రైతుల కష్టాలను పక్కనబెట్టి బహుళజాతి కంపెనీలకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న రైతు సమాఖ్యలు టీఆర్‌ఎస్ గ్రామ కమిటీలుగా మారనున్నాయన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వచ్చే నెల 11న భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించతలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సాయన్న, జిల్లా అధ్యక్షులు కొత్తూరి ఇంద్రసేన, జిల్లా కార్యదర్శి గజవెల్లి మురళీ, ఉపాధ్యక్షులు గోదాల సంపత్, నాయకులు జిమ్మల రవిందర్‌రెడ్డి, పొనగంటి అశోక్, తాళ్లపల్లి జగన్, సిద్దమల్ల శ్రీనివాస్, గజ్జి శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్, వీరస్వామి, అశోక్ తదితరులున్నారు.



సమయ పాలన పాటించడం లేదు



భూపాలపల్లి అర్బన్: చిట్యాల మండల కేంద్రంలోని ఐసీడీస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడం లేదు. దీంతో కింది సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోవాలి

–పంపినవారు: జి. తిరుపతి, చిట్యాల

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి, సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్: 9533728871

సింగిల్ రోడ్డు.. డబుల్ కష్టాలు

- మొగుళ్లపల్లి– చిట్యాల ప్రజలకు తప్పని తిప్పలు
- పట్టించుకోని పాలకులు



ఇరుకైన రహదారితో ఇబ్బంది పడుతున్న దృశ్యం

మొగుళ్లపల్లి:

మొగుళ్లపల్లి–చిట్యాల మధ్యన ఎన్నో ఏళ్ల క్రితం రోడ్డు నిర్మించారు. కానీ అది సింగిల్ రోడ్డు కావడంతో ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు. దీన్ని డబుల్‌రోడ్డుగా మార్చాలని విన్నవిస్తున్నా పాలకులు, అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. దీంతో నిత్యం నరకయాతనే మిగులుతోంది. ఎదురెదురుగా వాహనాలు వస్తే ఇక అంతే సంగతి. రోడ్డు దిగుదామన్నా వీలు లేకుండా పోవడంతో అప్పుడప్పుడూ ప్రమాదాలు సైతం చోటుచేసుకున్నాయి. అయినా అధికారుల్లో చలనం లేకుండా పోయింది.

డబుల్ రోడ్డు కలేనా..

మొగుళ్లపల్లి–చిట్యాల రోడ్డు డబుల్ రోడ్డుగా మార్చాలని ఎన్నోసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతోంది. రెండు మండలాలకు కీలకంగా మారిన రోడ్డును పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. దీంతో మొగుళ్లపల్లి– చిట్యాల రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చే ప్రక్రియ కలగానే మిగిలిపోతుంది.

పాలకులు మారినా ..

రోడ్లను అధునికీకరిస్తామని చెబుతున్న ప్రభుత్వం అచరణలో మాత్రం చూపడం లేదు. ఫలితంగా మొగుళ్లపల్లి–చిట్యాల రోడ్డు నిరాధరణకు గురవుతోంది. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా మా కష్టాలు మాత్రం తీరడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటై మూడు సంవత్సరాలు గడిచినా రోడ్డు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డబుల్‌రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

డబుల్ రోడ్డు వేయాలి



మొగుళ్లపల్లి – చిట్యాల సింగిల్‌రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలి. ఎదురెదురుగా వాహనాలు వస్తే ఎటూ పోలేని పరిస్థితి. దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.

– క్యాతరాజు సాంబయ్య, మొగుళ్లపల్లి

న్యూస్ బాక్స్

రేవంత్‌రెడ్డిని కలిసిన 'గండ్ర'



రేవంత్‌రెడ్డితో గండ్ర సత్యనారాయణరావు, డైరెక్టర్లు

గణపురం: గణపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో గెలుపొందిన ఐదు గురు టీడీపీకి చెందిన డైరెక్టర్‌లతో పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని కలిశారు. అధికారపార్టీ నాయకులు టీడీపీ తరుపున గెలుపొందిన డైరెక్టర్‌లను బెదిరింపులకు గురిచేస్తున్నారని వారి నుంచి ప్రాణాపాయం ఉందని తెలిపారు. హైకోర్టుకు ఆశ్రయిద్దామని, అవసరమనుకుంటే ప్రజల సమక్షంలో చర్చిద్దామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు.

దూరవిద్యలో సెమిస్టర్ విధానం

భూపాలపల్లి రూరల్: అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్యా విధానంలో సార్వత్రిక విశ్వ విద్యాలయం సెమిస్టర్ విధానానికి శ్రీకారం చుట్టిందని సిద్దార్థ జూనియర్ కళాశాల ఆధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ రెడ్డి రవీందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ విధానం వల్ల విద్యార్థులకు సబ్జెక్టుల భారం తగ్గుతుందన్నారు.

'రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న స్పీకర్'

రేగొండ: రాజ్యాంగాన్ని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఉల్లంఘిస్తున్నారని టీడీపీ యూత్ రాష్ట్ర కార్యదర్శి అల్లం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణపురం మండలంలో జరిగిన మత్స్యశాఖ సొసైటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడి చైర్మన్ ఎన్నికలను నిలిపివేయడం సరి కాదన్నారు. ఆయన వెంట సత్తన్న యువసేన అధ్యక్షుడు కిరణ్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, మాచర్ల నగేష్, అశోక్‌రెడ్డి, అశోక్ యాదవ్,ఎడ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

అకాల వర్షంతో పత్తికి తెగులు

లబోదిబో మంటున్న రైతులు



వడలిన పత్తి చేను

రేగొండ: మూడు రోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి పత్తి చేలలో నీటి నిలువలు ఏర్పడి, పత్తికి తెగుళ్ల సోకిన వైనం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రైతు ఏనుగు కృష్ణారెడ్డి, రావులపల్లి గ్రామానికి చెందిన మ్యాకల రాజు, శెట్టి ప్రశాంత్, దుంపెటి అయిలయ్య, నారాయణపురానికి చెందిన కన్నెవేన ఓంకార్ అనే రైతులు తమ గోడును మంగళవారం మండల కేంద్రంలో వినిపించారు. ఎకరాకు రూ.15 వేల వరకు పెట్టుబడి పెట్టి ఎలాంటి తెగుళ్ల భారిన పడకుండా పంటలను కాపాడుకుంటే అకాల వర్షానికి పత్తి పంటలు ఎండిపోయాయని రైతులు లబోదిబోమంటున్నారు. మండల వ్యవవసాయ అధికారులు తమ పంటలను పరిశీలించి ఆదుకోవాలని కోరుతున్నారు.

లోకల్ వాయిస్

కోతుల బెడద నివారించాలి..



మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. అవి మనుషుల మీద దాడి చేసి గాయపరుస్తున్నాయి. ఇంట్లోకి ప్రవేశించి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. పాలకులు,అధికారులు స్పంది ంచి కోతుల బెడదను నివారించాలి.

–సీహెచ్ నరేష్ మొగుళ్లపల్లి

చీరలు పంపిణీ..



వృద్ధురాలి పాదాలకు నమస్కరిస్తున్న విజయ్ కుమార్

రేగొండ: బుధవారం మండలంలోని నిజాంపల్లి గ్రామంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంచాల సుజాత– సదా విజయ్‌కుమార్ దంపతులు తండ్రి కుంచాల లక్ష్మయ్య, నిజాంపల్లి మాజీ సర్పంచ్ మైదం సమ్మయ్యల జ్ఞాపకార్థం మొక్కలతో పాటు చీరలు పంపిణీ చేశారు. గ్రామంలోని రెండు వందల మంది వృద్ధులకు, మహిళలకు చీరలు అందజేశారు. ఒక్క గ్రామానికే పరిమితం కాకుండా నియోజకవర్గంలోని 120 గ్రామాల్లో లక్ష మొ క్కలు, లక్ష చీరలు పంపిణీ చేస్తామన్నా రు. ఎంపీటీసీ మైదం రవి, మాజీ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, మైదం సాంబయ్య పాల్గొన్నారు.

గురువారం I ఆగస్టు I 24 I 2017 సాక్షి

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం– 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం–200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్ఠం (రూ.)	కనిష్ఠం (రూ)
విజయమసూరి(పాతవి)	2150	2150
విజయమసూరి ఎఫ్‌సిఐ కొత్తవి	1500	1500
మొక్కజొన్న		
వ్యాపారస్తులు	1517	1356
పల్లికాయ	4630	2786
కందులు కొత్తవి	4355	2786
పెసర్లు	4415	3675
ఆముదాలు	3511	3511
మినుములు	4855	4855
సోయాచిక్కుడు(తెల్లవి)	2615	2615
చిక్కుడు	2469	2469
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5240	4800
పసుపు(క్వింటాల్)		
కాడి	7100	6100
గోల	6700	5700
మిర్చి(క్వింటాల్)		
తేజ	5000	2000
వండర్‌హాట్	2000	1100
తాలు	1000	500

పాడి-పంట

పంటలను రక్షించుకుందాం..

వరి



కాండం తొలుచు పురుగు :

- పిలకలు వేసే దశలో ఉన్న వరి పంటను కాండం తొలుచు పురుగు ఆశించడం వల్ల మొవ్వ పువ్వు చనిపోయి కంకి ఏర్పడదు.
- ఈ పురుగు ఉధృతిని గమనించడానికి ఎకరానికి 4–5 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసి ప్రతి వారానికి బుట్టకు 25–30 మగ రెక్కల పురుగులు గమనించినప్పుడు లేదా చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గుడ్ల సముదాయం లేదా 10 శాతం చచ్చిన మొవ్వులు గమనించినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
- ప్రధానపొలంలో ఈ పురుగు సమస్యను తగ్గించడానికి ఎకరానికి 10 కేజీల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొక్కజొన్న



- ప్రస్తుతం పూతదశలో ఉన్న మొక్కజొన్నను కాండం తొలుచు పురుగు ఆశించి నష్టపరచడం గమనించాం.
- ఈ పురుగు ఆశించడం వల్ల విచ్చిన్న ఆకులపై రంధ్రాలు వరుస క్రమంలో గమనించవచ్చు. లార్వాలు ఎదిగే అంకురాన్ని తినడం వల్ల మొవ్వ చనిపోయి గొడ్డు మొక్కగా ఏర్పడుతుంది(డెడ్ హార్ట్).
- కాండం తొలుచు పురుగు నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు లేక క్లోరాంట్రానిలిప్రోల్ 20 ఎస్‌సీ 0.3 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. 25–30 రోజుల పైరులో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరానికి 3 కిలోలు ఆకులు సుడులలో వేయాలి.

పత్తి

రసం పీల్చే పురుగుల నివారణకు సూచనలు:



- నత్ర.ని ఎరువులరె సరైన మోతాదులో సకాలంలో వేయాలి లేకుంటే పురుగుల ఉధృతి ఎక్కువ అవుతుంది.
- రసం పీల్చే పురుగుల నివారణకు తొలిదశలో విచ్చలవిడిగా రసాయన మందులను పిచికారీ చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతిని పాటించాలి.
- కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30,40 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో, 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో పూయాలి.
- కలుపు మొక్కలు ముఖ్యంగా వయ్యారిభామ, తుత్తురబెండ లాంటి కలుపు మొక్కలు చేను చుట్టూ లేకుండా చూసుకోవాలి.
- తెల్లదోమ నివారణకు మందులు పిచికారీతో పాటు మార్కెట్‌లో లభించే పసుపు రంగు జిగురు పూసిన అట్టలను (ఎల్లోస్టికీ ట్రాప్స్) ఎకరానికి 10 చొప్పున అమరిస్తే తెల్లదోమలు ఆకర్షించబడి జిగురుకు అంటుకుని చనిపోతాయి.
- ఒకే గ్రూపునకు చెందిన పురుగు మందులను వెంట వెంటనే పిచికారీ చేయకుండా, వేరు వేరు గ్రూపులకు సంబంధించిన పురుగు మందులను మార్చి మార్చి మార్చి పిచికారీ చేయాలి.

విస్తరణ సంచాలకులు
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

సోయాచిక్కుడు

- ఈ పురుగులు ఆకుల అంచులను లేదా ఆకులను కలిపి గూడు కట్టుకుని ఆకులలోని పత్రహరితాన్ని గీకి తింటాయి. దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా క్వినాల్‌ఫాస్ 2 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కాండం తొలిచే ఈగ:

- ఆలస్యంగా విత్తన సోయాచిక్కుడులో కాండం తొలిచే ఈగ ఆశించి నష్టపరుస్తున్నది.
- ఈ పురుగు తల్లి పురుగులు లేత ఆకులపై చిన్న గుంటలు చేసి గుడ్లను పెడతాయి.
- గుడ్ల నుంచి వెలువడిన లార్వాలు కాండంలోనికి చేరి తినడం వల్ల మొక్కలు వడలిపోయి పూర్తిగా ఎండిపోతాయి.
- దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రామలు లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీలీటర్లు, డైక్లోరోవాస్ 1 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 5 కిలోలు వేసుకోవాలి.

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు / వరంగల్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

35.2/23.8°
32.9/25.0

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బావ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3



హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

చెరువుకు నీరు చేరేదెలా..!

- అడ్డంగా కట్టలు నిర్మించిన గొత్తికోయలు
- 300 ఎకరాలకు అందని సాగునీరు
- ఇబ్బందులు పడుతున్న రెండు గ్రామాల రైతులు

ఏటూరునాగారం(ములుగు): చుట్టూ అడవి... ప్రతివర్షపు బొట్టు చెరువులోకి వచ్చే పడేవిధంగా పూర్వీకులు నిర్మించిన చెరువు ఇప్పుడు నీరు లేక వెలవెలబోతుంది. దీంతో చెరువు కింద ఉన్న 300ల ఎకరాల వరికి సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏటూరునాగారం మండలం బూటారం, ఎక్కెల గ్రామాలున్నాయి. ఈ రెండు గ్రామాల్లోని రైతులు 300ల ఎకరాల వరి పంటను సాగు చేస్తారు. వీరికి సాగు నీరు బూటారం పెద్ద చెరువుల నుంచి కాల్వల ద్వారా వస్తోంది. గత ఏడాది నుంచి చెరువుకు అష్ట దిగ్బంధన చేశారు. చెరువులోకి ఒక్క చుక్క వర్షపు నీరు రాకుండా అడవిలో ఉంటున్న చింతలపాడు గొత్తికోయలు సుమారు 200ల మట్టికట్టలను చెరువు చుట్టూ నిర్మించారు. అడవి, లోయలు, తొగుల నుంచి వచ్చే నీరు బూటారం పెద్ద చెరువులోకి చేరి పంట పొలాలకు రెండు కాలాల పాటు సమృద్ధిగా అందేవి. గత ఏడాది నుంచి గొత్తికోయలు కట్టలను నిర్మించడం మొదలు పెట్టారు. ఈ ఏడాదిలో కూడా మరికొన్ని కట్టలను చెరువుకు అడ్డుగా నిర్మించారు. గొత్తికోయగూడెం బూటారం పెద్ద చెరువుకు ఆనుకొని ఉంటుంది. పోడు వ్యవసాయం


పెద్ద చెరువు రాతికట్టను పగులగొట్టిన దృశ్యం


నీరు లేక వెలవెలబోతున్న బూటారం చెరువు

చేయడంతోపాటు చెరువులో చుక్క నీరు లేకుండా చేస్తే ఇందులో కూడా సాగు చేయవచ్చని కట్టలను నిర్మించారు. కట్టల వల్ల కళకళలాడాల్సిన చెరువు నీరు లేక వెలవెలబోతుంది.

రాతి కట్టడాన్ని కూలగొట్టిన వైనం

చెరువులో ఉన్న నీరు కూడా నిల్వ ఉండొద్దనే కొందరు మత్తడి వద్ద నిర్మించిన రాతికట్టడాన్ని కూలగొట్టారు. దీంతో చెరువులో చుక్క నీరు లేకుండా బయటకు పోయి ఎడారిగా మారింది. ఆయటకట్టు కింద ఉన్న వరి పంటలకు సాగు నీరు లేక రైతులు పనులు చేయక ఇంటి పట్టునే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ఈ విషయంలో బూటారం, ఎక్కెల రైతులకు, గొత్తికోయల మధ్య వాగ్వాదం జరిగింది. అయినప్పటికీ గొత్తికోయలు బూటారం చెరువును ఇప్పుడు దున్నుతున్నారు. సాగు చేయడానికి అనువైన ప్రదేశంగా ఏర్పాటు చేసుకున్నారని బూటారం రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువును కబ్జా చేస్తున్నారని, మట్టికట్టలను అడ్డుగా వేశారని, ఐటీడీఏ, రెవెన్యూ అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

మానోటికాడి బుక్కను పోగుడుతుండ్లు...



కాయకష్టం చేసుకొని ఇంత ఎకరం పంట సాగు చేసుకొని తిండిగింజలను ఉంచుకునేవాళ్లం. గొత్తికోయలచ్చి కట్టలు ఏసి మాకు చుక్క నీరు రాకుండా చేసిండ్లు. ఇప్పుడు నీరు లేక ఏం పంటలు పండియాలి. ఇంటి కాడనే ఖాళీగా ఉంటున్నం. తిండిగింజలు లేకుండా పాయే.

– ఎట్టి లక్ష్మయ్య, బూటారం. రైతు

మట్టికట్టలను తీసేయాలి



బూటారం చుట్టూ గొత్తికోయలు వేసిన మట్టికట్టలను తీసేయాలి. మట్టికట్టలు ఉండడం వల్ల చెరువులోకి నీరు రావడం లేదు. చెరువుల్లోకి నీరు చేరక కాల్వల ద్వారా పంట పొలాలకు నీరు రాక సాగు చేస్తలేం. ఇలా అయితే బతిగేది ఎట్లా. గత ఏడాది నుంచి ఇదే పరిస్థితి. పట్టించుకునే నాథుడే లేడు.

– ఈసాల శ్రీనివాస్, బూటారం రైతు

చిందు కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలి



ర్యాలీగా వెళ్తున్న చిందు కళాకారులు

భూపాలపల్లి అర్బన్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిందు కళాకారుల కోసం కమ్యూనిటీహాల్ భవనం నిర్మించాలని చిందు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మురళికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ రుణ సౌకర్యం కల్పించాలని, పింఛన్లు ఇప్పించాలని కోరారు. నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, చిరంజీవి, చందర్, గణేష్, రాజసుందర్,జగదీశ్ పాల్గొన్నారు.

అతిగా ప్రవర్తిస్తే తోలు తీస్తా

- అమ్మాయిలను బెదిరిస్తే ఊరుకోం
- జుట్టు పెంచుకోవద్దు.. చెవులకు రింగ్‌లు, ఎయిర్‌ఫోన్స్ పెట్టుకోవద్దు
- యువకులకు సీఐ మోహన్ హెచ్చరిక


యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ మోహన్

చిట్యాల(భూపాలపల్లి): పాఠశాలలు, కళాశాలలకు వచ్చిపోతున్న అమ్మాయిలను అసభ్యకరంగా వేధిస్తూ, బెదిరింపులకు పాల్పడితే చట్టపరంగా తడాఖా చూపిస్తానని చిట్యాల సీఐ గంగ్రతి మోహన్ ఆకతాయిలను హెచ్చరించారు. చిట్యాల చౌరస్తాలో యువకులకు, విద్యార్థులకు ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. అమ్మాయిలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. జుట్టు పెంచుకోవద్దని, చెవులకు రింగుపోగులు పెట్టుకోవద్దని, చెవుల్లో ఎయిర్‌ఫోన్స్ పెట్టుకొని జులాయిగా తిరగకూడదని క్లాస్ పీకారు. పరిశుభ్రంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. బస్సుల్లో వచ్చిపోయేటప్పుడు మంచిబుద్ధి తో మసలుకోవాలన్నారు. ఆకతాయిలుగా రోడ్ల వెంట తిరుగుతూ అమూల్యమైన జీవితాలను పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ప్రవర్తనలో తేడాలు వస్తే తోలు తీస్తానని ఆయన హెచ్చరించారు.

పత్తి రైతులు ఆందోళన చెందొద్దు

ఏటూరునాగారం(ములుగు): ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పత్తి పంట ఎర్రబడే అవకాశం ఉందని, అయినప్పటికీ రైతులు ఆందోళన చెందనవసరం లేదని ఏటూరునాగారం ఏడీఏ సుధాకర్ అన్నారు. గోవిందరావుపేట మండలంలో పత్తి పంటలను బుధవారం ఏడీఏ సందర్శించి రైతులకు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంగపేట, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లో 5100 ఎకరాల్లో పత్తి సాగు చేశారని తెలిపారు. అధిక వర్షం, ఎండ లేనందున పత్తి వడలి బారుతున్నాయి. ఇందు కోసం రైతులు నీరు తీసి వేసి పైరుపై ఒక లీటర్ నీటికి 10 గ్రాముల 19.19.19, 3 గ్రాముల అగ్రోమిన్ పిచికారీ చేయాలని సూచించారు.. మొక్కలు చనిపోతే మొదట్లో ఒక లీటర్ నీటికి 3 గ్రాముల బ్లుయిటెక్సు, క్రాపక్ ఆక్సిక్లోరైడ్ లేదా ఒక లీటరు నీటికి ఒక గ్రాము రెడ్‌మిల్ కలిపి చెట్టు మొదట్లో వేరు తడిసే విధంగా పోయాలి. ప్రస్తుత కాలంలో పచ్చదోమ పత్తిపై ఆశించి ఉంటుంది. పచ్చదోమ రసం పీల్చు వల్ల


ఏటూరునాగారం: పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

ఆకులు ఎర్రబడి ముడుచుకపోతాయని రైతులకు ఏడీఏ వివరించారు. దీని నివారణకు ఎకరానికి 80 గ్రాముల ఆక్టార లేదా400 ఎంఎల్ మోనోక్రోటోపాస్‌తో 300 గ్రాముల అసిఫేట్ పిచికారీ చేయాలని సూచించారు.

చిట్యాలలో

చిట్యాల(భూపాలపల్లి): భూమిలో నీటి నిలువ వలన పత్తి మొక్కలు వడలి పోతాయని అందుకు రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ సహాయ


పత్తి పంటను పరిశీలిస్తున్న కీర్తిరెడ్డి

సంచాలకులు సత్యంబాబు అన్నారు. బుధవారం మండ లంలోని చల్లగరిగె గ్రామంలోని పత్తి పంటలను మండల వ్యవసాయాధి కారి నాలికె రఘుపతితో కలిసి క్షేత్ర పర్యటన చేశారు. ఈసందర్భంగా ఏడీఏ సత్యంబాబు మాట్లాడారు.ఏఓ రఘుపతి, ఏఈ ఓ సోనీ, రైతులు సమ్మిరెడ్డి, గొల్లపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

టేకుమట్లలో..

టేకుమట్ల: పత్తి రైతులు తమ పంటకు తెగుళ్లు పట్టినవని అనవసరంగా అందోళన చెంది ఇష్టం వచ్చిన మందులు పిచికారీ చేసి పంటలను పాడు చేసుకోవద్దని టేకుమట్ల మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పంగిడిపల్లి, అశిరెడ్డిపల్లె గ్రామాల్లో ప్రత్తి పంటను బుధవారం ఆయన పరిశీలించారు. ఏఈఓలు రాహుల్, ప్రశాంత్, అభినయ్, రైతులు ఉన్నారు.

రైతులను ఆదుకోవాలి

టేకుమట్ల: ఇటీవల కురిసిన వర్షానికి వాలిపోయి పాడైపోతున్న పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డిమల్లారెడ్డి అన్నారు. వారు బుధవారం వేర్వేరుగా మండలంలోని కుందనపల్లి, దుబ్యాల, వెల్లంపల్లి, రాఘవరెడ్డిపేట, పంగిడిపల్లి గ్రామాల్లోని వర్షానికి వాలిపోయిన పత్తి పంటను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేవలం రాశీ 659, జాదుపత్తి పంటలే ఇలా వాడిపోతున్నాయని, సంబంధిత కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేయించి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఉద్దమారి మహేష్, బిక్కినేని సంపత్‌కుమార్, మొగిలి పాల్గొన్నారు.

సంక్షిప్తం

కోఫాకు దరఖాస్తుల ఆహ్వానం

వాజేడు(భద్రాచలం): కోఫా కోర్సులో చేరడానికి విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను చేసుకోవాలని ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.కిషన్ ఒక ప్రకటనలో బుధవారం కోరారు. ఈ నెల 28 వరకు ఆన్‌లైన్ ద్వారా కోఫాలో చేరడానికి అవకాశం ఉందని ఆయన వివరించారు.

మట్టి విగ్రహాలను వినియోగించాలి



మట్టి విగ్రహంతో డీఎస్పీ శ్రీనివాస్

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): పర్యావరణ పరిరక్షణ, కాలుష్యాన్ని కాపాడేందుకు ప్రతీ ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజల కోసం వినియోగించాలని భూపాలపల్లి డీఎస్పీ శ్రీనివాస్ కోరారు. పట్టణంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. వినాయక విగ్రహాలను రంగులు, ఇతర పదార్థాలతో తయారు చేయడం మూలంగా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. పర్యావరణ హితం కోసం భక్తులు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలని సూచించారు.


గొడవలు జరగకుండా ఉత్సవాలు నిర్వహించాలి

ములుగు: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి గొడవలు జరుగకుండా నిర్వహించుకోవాలని ములుగు డీఎస్పీ దక్షిణమూర్తి అన్నారు. మండలకేంద్రంలోని తన కార్యాలయంలో ముస్లిం మతపెద్దలు, గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీలతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల పండుగ బక్రీద్, గణేష్ నవరాత్రి ఉత్సవాల సమయంలో జరుగనున్నందున ఎలాంటి గొడలు జరుగకుండా పండుగలను జరుపుకోవాలని ఆయన సూచించారు. మండపాల నిర్వహకులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీఐ సాయిరమణ, ఎస్సై ఓదెల వెంకటేశ్ , సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

దళితులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఏటూరునాగారం : ఐటీడీఏలో దళితులకు ఐదు శాతం రిజర్వేషన్లను కల్పించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయని, ఆ మేరకు దళితులకు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఏజెన్సీ దళితుల సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీడీఏలోని పథకాలను దళితులకు ఇవ్వాలన్నారు. సమావేశంలో నాయకులు పరికి శ్రీనివాస్, జగజెంపుల సమ్మయ్య, కొయ్యల నర్సింగరావు, పడిదల హన్మంతరావు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఔషధాల అమ్మకాలు నగరంలో యథేచ్ఛగా సాగుతున్నాయి. ఫార్మ కంపనీలు పరిశీలించేందుకు వైద్యులకు ఉచితంగా అమ్మే ఔషధాలను నేరుగా మెడికల్ స్టోర్లలో అమ్ముతున్నారు. మెడికల్ రిప్రజెంటివ్‌లతో కుమ్మక్కై ఈ దందాను కొనసాగిస్తున్నారు. ఇదంతా మారుమాల ప్రాంతంలో కాదు వరంగల్‌లో ప్రధాన రహదారిపై ఉన్న మెడికల్ స్టోర్లలో నేరుగా లభిస్తున్నాయి. మెడికల్ స్టోర్లలో జరుగుతున్న అక్రమ వ్యవహారాన్ని ఔషధ నియంత్రణ మండలి అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.



శాంపిల్ సేల్స్

SAMPLE SALES

- మెడికల్ స్టోర్లలో జోరుగా శాంపిల్ మందుల విక్రయాలు
- నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు
- మెడికల్ రిప్‌లతో స్టోర్ల యజమానులు కుమ్మక్కు
- పట్టించుకోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు

వరంగల్:

వివిధ ఔషధాలు తయారు చేసిన ఫార్మా కంపనీలు వాటిని పరిశీలించిన తర్వాత మార్కెట్‌లో రోగులకు అందుబాటులో ఉంచుతాయి. అంతకంటే ముందు వరుసగా కొన్నేళ్ల పాటు ల్యాబుల్లో పరిశీలిస్తారు. అనంతరం ఔషద గుణగణాలు వివరించి వైద్యులకు శాంపిళ్లు అందిస్తారు. వీటిని రోగులకు అందివ్వడం ద్వారా ఫలితాలను వైద్యులు అంచనా వేస్తారు. ల్యాబ్‌లు, వైద్యుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాత ఫలితాలు అంచనా వేసి మార్కెట్‌లో విడుదల చేయాలి.

ఫార్మా కంపనీలు తమ రిప్రజెంటివ్‌ల ద్వారా వైద్యులకు శాంపిళ్లను అందిస్తాయి. ఎట్టి పరిస్థితుల్లో శాంపిళ్లను వైద్యుడి ప్రిస్కిప్షన్ లేకుండా మెడికల్ స్టోర్‌ల నుంచి రోగులకు అందివ్వరాదు.

లాభాల మోజు..

ఫార్మా కంపనీలు వైద్యులకు ఉచితంగా అందించే మందులను కొందరు మెడికల్ స్టోర్లలో విక్రయిస్తున్నారు. వివిధ రకాల ప్రభుత్వ పన్నులు కట్టాల్సిన అవసరం లేకపోవడంతో మెడికల్ స్టోర్లు శాంపిల్ సేల్స్ దందాకు తెరలేపాయి..హన్మకొండ చౌరస్తాకు సమీపంలోని ఓ మెడికల్ షాపు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున షాంపిల్ మందుల వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. నగరంలోని డాక్టర్లకు ఇచ్చే శాంపిల్స్‌ను సేకరించి మిగిలిన షాపుల్లో విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ టోకుగా కొనుగోలు చేసిన శాంపిల్ మందులను మెడికల్ షాపు యజమానులు రోగులకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఈ దందా పెద్ద ఎత్తున గత కొద్దికాలంగా జరుగుతున్నట్లు తెలిసింది.

వైద్యులు, అధికారులకు నజరానాలు..

శాంపిల్ మందులు ఇచ్చిన వైద్యులకు...చూసి చూడనట్లు వదిలేస్తున్న ఔషధ నియంత్రణ అధికారులకు ఈ అక్రమ వ్యాపారం చేస్తున్న అక్రమార్కులు పెద్ద ఎత్తున నజరానాలతో పాటు సర్వ భోగాలు సమకూరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం శాంపిల్స్ విక్రయాలు చేస్తున్న అదే షాపు రెండో అంతస్తులో ఒక గదిని అద్దెకు తీసుకొని అందులో తమ వ్యాపారానికి సహకారం అందిస్తున్న వారికి మందు... మగువలను వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారం చాలా కాలంగా గుట్టుగా సాగుతున్నట్లు తెలిసింది. పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తే ఈ అక్రమ వ్యాపారం, అసాంఘిక కార్యకలాపాలు వెలుగు చూసే అవకాశాలున్నాయి.

రోడ్డుపై నిలిచిన వాహనాలు





మార్కెట్ గేటుకు తాళం వేయడంతో నిలిచిన వాహనాలు

మార్కెట్ గేటుకు తాళం

- నిలిచిపోతున్న వాహనాలు
- రైతులకు తప్పని ఇబ్బందులు

కేసముద్రం: ఈ నామ్ విధానంతో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ గేటుకు ఉదయం 8 గంటలకే తాళాలు వేస్తున్నారు. ఈ మేరకు బుధవారం పెద్ద సంఖ్యలో వచ్చిన పలు వాహనాలన్నీ రోడ్డుకు ఇరువైపులా భారీగా నిలిచిపోయాయి. మధ్యాహ్నం వరకు గేట్లకు తాళాలు తీయకపోవడంతో రైతులంతా తమ వాహనాలను రోడ్డుపై నిలిపేశారు. వర్షం వస్తే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు మాత్రం నామ్ విధానం అమలు చేస్తున్నందున లోనికి రానివ్వమని, టెండర్ విన్నర్ లిస్టు విడుదలయ్యాక, షెడ్లలో ఉన్న సరుకులకు కాంటాలు పూర్తయ్యాకే రానిస్తామనడంతో రైతులు రోజంతా పడిగాపులు పడకతప్పడం లేదు. దీంతోపాటు నిత్యం రోడ్లపై వెళ్లే వాహనాలకు, దుకాణాదారులకు ఇబ్బందికరంగా మారింది. రోజు ఇలాంటి సమస్యే ఎదురవుతుండటంతో మార్కెట్ అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పడకేసిన ప్రణాళిక శాఖ

- 75 మండలాల్లో 18 మంది మాత్రమే ఎంపీఎస్‌ఓలు
- వేధిస్తున్న అధికారుల కొరత
- ప్రభుత్వానికి చేరని నివేదికలు

భీమదేవరపల్లి:

అన్ని శాఖల సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేసి కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులతో పాటుగా రాష్ట్ర స్థాయిలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో ప్రణాళిక శాఖ నివేదికలే కీలకమైనవి. కానీ ప్రణాళిక, గణాంకశాఖలో కీలకమైన మండల స్థాయి అధికారుల కొరత మూలనా ఆ శాఖ పడకేసింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో మొత్తం 75 మండలాల్లో కేవలం 18 మంది మాత్రమే మండల ప్రణాళిక, గణాంకాధికారులు (ఎంపీఎస్‌ఓ) ఉండడంతో ప్రభుత్వానికి సరైన సమయంలో నివేదికలు పంపించడంలో ఆ శాఖ విఫలం చెందుతుంది. ఇక జిల్లా స్థాయిలో సైతం సీపీఓ కొరత ఉంది. వరంగల్ అర్బన్ జిల్లా సీపీఓ బీఆర్ రావు పదవీ విరమణ చేసి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇక్కడ సీపీఓను నియమించకపోవడంతో జనగామ సీపీఓ ఉమామహేశ్వర్‌ను అర్బన్ జిల్లా ఇన్‌చార్జి సీపీఓగా వ్యవహరిస్తున్నాడు.

పోలీస్ శాఖ మినహా ప్రతి ప్రభుత్వశాఖలకు సంబంధించిన వివరాలు సేకరించి వాటిని ప్రభుత్వానికి పంపించడంలో ప్రణాళిక శాఖ బాధ్యత కీలకమైనది. ఇక ప్రధానంగా ప్రతీ ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులు పండిస్తున్న పంటలు, సాగు వివరాలతో పాటుగా వర్షపాత నమోదులో ఈ శాఖ గురుతర బాధ్యతను పోషిస్తుంది. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సేకరించిన సమాచారాన్ని రాష్ట్ర స్థాయికి పంపిస్తారు. దీంతో ఖరీఫ్, రబీలో రైతులు సాగు చేసే పంటల సాగుకు సంబంధించిన ప్రణాళిక శాఖ నివేదికలపైనే ఆధారపడి ఖరీఫ్, రబీ సీజన్‌కు సరిపడా విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం రైతులకు అందిస్తోంది. ప్రణాళిక శాఖ ప్రధానంగా వ్యవసాయ, పరిశ్రమ, సేవారంగాల్లోని సమాచారాన్ని సేకరించి వాటి వివరాలను ప్రభుత్వానికి అందజేస్తోంది. క్షేత్ర స్థాయిలో రైతులు పండిస్తున్న పంటల సాగు, పంట రకాలు, వర్షపాతం, విద్యుత్ శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లు, రైతుల విద్యుత్ సర్వీస్‌లు, ప్రతీ నెల విద్యుత్ డిమాండ్, చెల్లింపు, విద్యాశాఖ, పరిశ్రమలు తదితర వాటి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వాటిని నివేదిక రూపంలో తయారు చేస్తుంది ప్రణాళిక శాఖ. వరంగల్ అర్బన్ జిల్లాలో 11 మండలాలుండగా 3 మాత్రమే ఎంపీఎస్‌ఓలు మిగతా మండలాల్లో ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తున్నారు. దీంతో వారు ఆయా మండలాలకు సంబంధించిన వివరాలను పూర్తి స్థాయిలో సేకరించలేకపోతున్నారు. మిగతా జిల్లాలో సైతం ఎంపీఎస్‌ఓల కొరత వేధిస్తోంది. అన్ని మండలాల్లో ఎంపీఎస్‌ఓలను నియమించినట్‌లెత్తై ప్రభుత్వానికి సరైన నివేదికలు అందే ఆస్కారం ఉంటుంది.

జిల్లా	మండలాలు	ఎంపీఎస్‌ఓలు లేని మండలాల
వరంగల్ అర్బన్	11	8
వరంగల్ రూరల్	15	12
జనగామ	13	11
మహబూబాబాద్	16	13
జయశంకర్	20	13

కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.


> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడి.. కేసీఆర్ కిట్టుకు స్పందన



జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు



ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1 ,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..

గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్‌ఏ మాత్రలు, టీటీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.


- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా?

నమోదైన వ్యాపారులు : 1,95,411
ఇంకా మారాల్సింది: 5, 639
అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411

అంతరాష్ట్రాల బ్యాడ్మింటన్‌కు అంపైర్‌గా కొమ్ము రాజేందర్



కేసముద్రం(మహబూబాబాద్): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఈనెల 27 నుంచి 30 వరకు జరిగే సౌత్‌జోన్ అంతరాష్ట్రాల బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలకు అంపైర్‌గా మండలంలోని ఇనుగుర్తి జెడ్పీఎస్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్ ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రమేష్‌కుమార్, పింగిళి రమేష్‌రెడ్డిలు తెలిపారు. రాజేందర్‌ను బుధవారం అసోసియేషన్ కోశాధికారి నాగకిషన్, కిషోర్, శ్రీధర్, ప్రసాద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

‘అల్పసంఖ్యాక వర్గాల’ కమిటీ సభ్యుడిగా శ్రీకాంత్



హన్మకొండ: జాతీయ అల్పసంఖ్యాక వర్గాల విద్యా పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా రాంనేని శ్రీకాంత్‌ను నియమిస్తూ కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ చైర్మన్‌గా వ్యవహరించే కమిటీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రుద్రారం గ్రామానికి చెందిన శ్రీకాంత్‌ను సభ్యుడిగా నియమించారు. ఈ కమిటీ పదవీకాలం మూడేళ్లు.

డీసీసీబీ పాలక వర్గానికి మరో చాన్స్

హన్మకొండ : వరంగల్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పాలకవర్గానికి మరో అవకాశం లభించింది. డీసీసీబీ పాలక వర్గాన్ని ప్రభుత్వం రద్దు చేయడంపై చైర్మన్ జంగా రాఘవరెడ్డితో పాటు డైరెక్టర్లు మంగళవారం హైకోర్టులో పిటిషన్ వేశారు. జూలై 20న ఇచ్చిన తీర్పు అందకుండానే.. తమకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే.. కనీసం సమాధానం చెప్పే అవకాశం ఇవ్వకుండానే పాలకవర్గాన్ని రద్దు చేశారని పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు ఈ నెల 31 వరకు డీసీసీబీ పాలకవర్గం కొనసాగేలా సమయమిస్తూ సహకార ట్రిబ్యునల్‌కు వెళ్లేందుకు అవకాశం కల్పించింది. అదేసమయంలో పాలకవర్గం వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు హైకోర్టు అనుమతిచ్చింది. ఇదిలా ఉండగా సహకార శాఖ కమిషనర్ డీసీసీబీ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ బ్యాంక్ అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్‌గా వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రశాంత్ జీవన్‌పాటిల్ బుధవారం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ విషయమై డీసీసీబీ అధికారులను సంప్రదించగా.. కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారని.. తమ కు హైకోర్టు నుంచి ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆఫీసర్ అడ్మినిస్ట్రేటర్‌గా కలెక్టర్ కొనసాగుతారా.. పాలక వర్గం కొనసాగుతుందా అనే అంశంపై గురువారం స్పష్టత రానుంది.

న్యాక్‌కు ముస్తాబవుతున్న కేయూ

- మొదటి గేట్ నుంచి రెండో గేట్ వరకు తారురోడ్డు
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్‌తో సిబ్బంది సమావేశాలు
- విభాగాల అధిపతులతోనూ రిహార్సల్స్
- ఈనెల 28, 29,30వ తేదీల్లో న్యాక్ బృందం రాక



కొత్తకళను సంతరించుకున్న కేయూలోని ఫార్మసీ కళాశాల



వీసీ పేషీ కారిడార్‌లో ఏర్పాటు చేసిన పూలకుండీలు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీకి నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం ఈనెల 28, 29, 30 తేదీల్లో రానున్నది. దీంతో న్యాక్ ఏ లేదా ఏ ప్లస్ గ్రేడ్ సాధించాలనే లక్ష్యంతో యూనివర్సిటీలో కొద్ది రోజులుగా పలు చోట్ల అభివృద్ధి పనులతో మౌలిక వసతులతో పాటు సుందరీకరణ పనులు ప్రారంభించారు. క్యాంపస్‌లోని పరిపాలనా భవనం, పరీక్షల విభాగం, యూజీసీ భవనాల తోపాటు అన్ని విభాగాలకు రంగులు వేయించారు. కేయూ మొదటిగేట్ నుంచి రెండో గేట్ వరకు తారు రోడ్డు వేశారు. పోతన హాస్టల్, క్యాంటీన్‌రోడ్డు, కామన్ మెస్‌రూట్‌లో అంతర్గత రోడ్లు వేశారు. సుమారు రూ.2 కోట్లకు పైగా నిధులు వెచ్చించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. మరోవైపు హడావుడిగా పరీక్షల విభాగం ఎదుట సిమెంటు రోడ్డును వేశారు. కేయూలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి కూడా వలంటీర్లుతో మెగా క్యాంపును కూడా నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అధికారులు పరిపాలనా భవనంలో కొత్తగా పూల కుండీలను ఏర్పాటు చేశారు.

టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులతో సమావేశాలు

న్యాక్ బృందం యూనివర్సిటీకి వచ్చాక మూడు రోజుల పాటు యూనివర్సిటీలో అన్ని విభాగాలను సందర్శించనుంది. విభాగాల అధిపతులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమతమ విభాగాల పరిస్థితులను తెలియజేయాల్సి ఉంటుంది. అందుకు వారిని సిద్ధం చేసేందుకు వీసీ ,రిజిస్ట్రార్‌లు, ఐక్యూఏసీ డైరెక్టర్లు పలుసార్లు టీచింగ్, నాన్‌టీచింగ్, విభాగాల అధిపతులతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. వారితో రిహార్సల్స్ కూడా చేయించారు. నాన్ టీచింగ్ ఉద్యోగులు తమతమ విభాగాల్లో విధులను సక్రమంగా నిర్వర్తించేలా సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థులు న్యాక్ బృందంతో ఇంటరాక్షన్ ఉంటుందని తెలియజేశారు. యూనివర్సిటీ ప్రొఫైల్ అంతా తొలుత ఈనెల 28న తొలుత వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా న్యాక్ బృందానికి తెలియజేస్తారు.ఇందుకు వీసీ కూడా రెండురోజుల క్రితం తాను కూడా రిహార్సల్స్ చేశారు. కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సాయిలు పర్యవేక్షణ కొనసాగుతుండగా ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ కృష్ణమాచార్య న్యాక్ బృందంతో ఎలా వ్యవహరించాలనే విషయంపై ఏ సమచారంతో సిద్ధంగా ఉండాలో విభాగాల అధిపతులకు, పరిపాలనా అధికారులకు తెలియజేశారు. న్యాక్ మంచి గ్రేడ్ సాధించే విధంగా కృషి చేయాలనేది లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నారు.

రాజగోపురానికి ఎలాంటి ప్రమాదం లేదు

కాళేశ్వరాలయాన్ని పరిశీలించిన నిట్ ప్రొఫెసర్లు



రాజగోపురం శిఖరం బిచ్చను పరిశీలిస్తున్న ప్రొఫెసర్లు


కాళేశ్వరం(మంథని):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ ప్రధాన రాజగోపురంపై జూన్ 20న పిడుగు పడి పాక్షికంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వరంగల్ నిట్ సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ ప్రొఫెసర్లు రామశేషు, గుణేశ్వర్‌రావులు బుధవారం రాజగోపురాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజగోపురానికి ఎలాంటి ప్రమాదం లేదని పేర్కొన్నారు. గోపురం పైన గల ఆర్నమెంటల్ డిజైన్స్ మాత్రం పాక్షికంగా దెబ్బతిన్నట్లు చెప్పారు. అంతకు ముందు వారు శ్రీకాళేశ్వర ముక్తీశ్వరున్ని దర్శించుకున్నారు. దేవాదాయ ధర్మదాయశాఖ కమిషనర్ రూ.7.80 లక్షలు గోపురం మరమ్మతు, రంగులు వేయడం, పిడుగు గ్రహించే శక్తిగల రాప్టర్లను ఆలయంలోని నాలుగు గోపురాలకు బిగించడానికి ప్రతిపాదనలు వేశారు. ప్రస్తుతం త్వరలో రాజగోపురం మరమ్మతులకు టెండర్లు వేయనున్నట్లు ఈఓ బుర్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. వారి వెంట సినియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్‌లు ఉన్నారు.

మేడారంలో పొట్ట పండుగ తిరుగువారం పూజలు



పూజ సామగ్రిని నీటితో శుద్ధి చేస్తున్న పూజారి సారయ్య



కుండలను పసుపు, కుంకుమలతో అలంకరించిన దృశ్యం

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారంలో సమ్మక్క–సారలమ్మ ఆలయంలో పొట్ట పండుగ తిరుగు వారం పూజలను పూజలు బుధవారం అత్యంత భక్తిభావంతో నిర్వహించారు. గత బుధవారం మేడారంలో సమ్మక్క–సారలమ్మ పూజారులు పొట్ట పండుగ నిర్వహించిన పూజారులు అమ్మవార్లకు తిరుగువారం పూజలు నిర్వహించారు. కన్నెపల్లి సారలమ్మ ఆలయంలో ప్రధాన పూజారి కాక సారయ్య భార్య సరళ ఉపవాసంతో సారలమ్మ గుడిని నీటితో శుద్ధి చేశారు. అనంతరం ఆలయంలో మట్టితో అలికి ముగ్గులు వేశారు. సారలమ్మ వడెరాల కుండలను పసుపు, కుంకుమలతో అలకరించారు. అమ్మవారి పూజ సామగ్రి, దుస్తులను నీటితో శుద్ధి చేసి దూపదీపాలతో ప్రత్యేక పూజలు చేశారు. గత వారం మొక్కులు చెల్లించని గ్రామస్తులు గురువారం సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుంటారని పూజారి సారయ్య తెలిపారు. మేడారంలో సమ్మక్క పూజారులు కూడా తిరుగు వారం పండుగ నిర్వహించారు.

మార్కెట్‌కు అందరూ సహకరించాలి

- పత్తి క్రయవిక్రయాల్లో నామ్ అమలుకు అడ్తిదారులు ముందుకు రావాలి
- మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్

వరంగల్ సిటీ: రాబోయే ఖరీఫ్ పత్తి సీజన్ వరకు కాటన్ యార్డులో నామ్ (జాతీయవ్యవసాయ మార్కెట్ విధానం) విధానాన్ని అమలు చేయనున్నట్లు, దీని కోసం అడ్తిదారులు అందరూ సహకరించాలని మార్కెట్ కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ కోరారు. వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం చైర్మన్ ధర్మరాజు, అధ్యక్షతన కాటన్ అడ్తిదారులతో నామ్ అమలు గురించి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈసారి పత్తి సీజన్‌లో అన్ని మార్కెట్లల్లో తప్పని సరిగా ఈ–నామ్(నేషనల్ అగ్రికల్చరల్ మార్కెట్) విధానాన్ని అమలు చేయాలని ఆదేశాలు పంపించారన్నారు. అడ్తిదారులు ఏరోజు పేమెంట్ ఆరోజు చెల్లించే విధంగా చర్యలు చేపడితే తమకేమి అభ్యంతరం లేదని, నెలల కొద్ది డబ్బులు నిలిపివేస్తే తమకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. నామ్ అమలుకైతే అందరూ సిద్ధం గా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఛాంబర్ అధ్యక్షుడు కటకం పెంటయ్యతో పాటు మాజీ అధ్యక్షుడు దిడ్డి కుమారస్వామి, అడ్తి సెక్షన్ల అధ్యక్షులు, మార్కెట్ ప్రధాన అధికారులు రామ్మోహన్‌రెడ్డి, జగన్‌మోహన్, వేముల వెంకటేశ్వర్లు, సృజన్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు



గ్రామంలో ర్యాలీ తీస్తున్న మాజీ ఎమ్మెల్యే వీరయ్య

ములుగు: రోజుకో మాయ మాటలు చెప్పి సీఎం కేసీఆర్ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని టీపీసీసీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆరోపించారు. మన ఊరికి–మన వీరన్న కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యకర్తలతో కలిసి బుధవారం ఆయన మండలంలోని జంగాలపల్లిలో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మస్రగాని వినయ్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మల్లాడి రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి భిక్షపతి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ జంజిరాల దేవయ్య, ఎంపీటీసీ సభ్యుడు ఇమ్మడి రాజుయాదవ్, నాయకులు చెన్న కిషోర్, తడక సుమన్, కూనురు అశోక్, హరినాథ్, దూడ బోయిన శ్రీను, కాకి పురుషోత్తం, దూడ బోయిన మహేందర్, చిట్టిబాబు పాల్గొన్నారు.

చాలా ఆనందంగా ఉంది..

వాతావరణాన్ని కలుషితం చేయడం అంటే మన ఆరోగ్యాన్ని మనమే నాశనం చేసుకోవడం. అందుకే వాతావరణాన్ని కాపాడుకోవడానికి అందరం నడుం బిగించాలి. అందులో భాగంగానే మా పాఠశాలలో గత ఐదు సంవత్సరాలుగా మట్టి వినాయకులను తయారు చేసి అందరికి ఉచితంగా పంపిణీ చేస్తున్నాం.



–దామోదర్, ఉపాధ్యాయుడు

రకరకాల వినాయకులను తయారు చేస్తాం..



మా పాఠశాలలో వినాయక చవితికి పది రోజుల ముందు గా రేగడి మట్టిని తీసుకువచ్చి నాన బెట్టి వినాయకుడి ప్రతిమలను తయారు చేస్తాం. ఏ సంవత్సరం ఎలాంటి వినాయకులను తయారు చేయాలో మా ఉపాధ్యాయులు ముందుగానే చెబుతారు. అదే ఆకారంలో వినాయకులను తయారు చేసి అలంకారణలు చేస్తాం.

– మల్లేష్, విద్యార్థి



విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయకుడు

ఎకో దంతుడికి జై..

• మట్టి వినాయకులనే పూజిద్దాం.. • పర్యావరణాన్ని కాపాడుదాం..

బచ్చన్నపేట: నేటి సమాజంలో రోజు రోజుకు పర్యావరణ కాలుష్యం పెరిగి పోతుందని, దానిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మండలంలోని కట్కూర్ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయలు సంయుక్త రాణి అన్నారు. బుధవారం పాఠశాలలోని ఆవరణలో మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను వాడడంవల్ల నిమజ్జనం అనంతరం చెరువులు, కుంటలు, బావుల్లో అనేక వ్యర్థ పదార్థాలు పేరుకుపోతున్నాయన్నారు. దీంతో నీటి కాలుష్యం ఏర్పడి అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. దీనిని నిర్మూలించాలంటే ప్రతీ ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించి రాబోయే తరాలకు సురక్షితమైన నీరు, మంచి వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో మండలంలోని కట్కూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి అడిగిన వారందరికీ పంపిణీ చేస్తున్నామన్నారు. పాఠశాలలో ప్రస్తుతం 1000 మట్టి వినాయకులను విద్యార్థులచే తయారు చేయించి అన్ని గ్రామాల్లో అందజేస్తున్నామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలని పిలుపునిచ్చారు.



వినాయకులను తయారు చేస్తున్న విద్యార్థులు



తయారు చేసిన మట్టి వినాయకులు

'మర్కజీ'లో ఉచిత పంపిణీ



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న అభినవభాస్కర్

హన్మకొండ చౌరస్తా: హన్మకొండలోని ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. సర్వోదయ యూత్ మండలి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవస్థాపక మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ తనయుడు అభినవ భాస్కర్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం దేవ వాణి, సతీస్ బాబు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 400ల మంది విద్యార్థులకు విగ్రహాలను పంపిణీ చేశారు.

ఆర్డర్‌పై మట్టి వినాయకులు...

ఏటూరునాగారం : మట్టి వినాయకుడి విగ్రహాలు కావాలని ఆర్డర్ ఇస్తే తయారు చేసి ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన యర్రారపు శ్రీనివాస్ తెలిపారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు తయారు చేయిస్తున్న విగ్రహాల కాంట్రాక్టును శ్రీనివాస్‌కు అప్పగించారు. మట్టి వినాయకులు కావాల్సిన వారు 9912173452ను సంప్రదించాలన్నారు.

వంశపారంపర్యంగా తయారు చేస్తున్నాం..

పంజాబ్ రాష్ట్రం నుంచి వరంగల్ నగరానికి వలస వచ్చాం. వినాయక ప్రతిమల తయారీతో వంశపారంపర్యంగా జీవనోపాధి సాగిస్తున్నాం. గతంలో మట్టి వినాయక విగ్రహాల తయారీకి మంచి ఆదాయం ఉండేది. ఇప్పుడు కాలానికి అనుగుణంగా రసాయనాలు లేని ముడిసరుకు ధరలు పెరగడంతో ఆదాయం తగ్గింది. సీజన్ పూర్తి కాగానే మట్టి కుండీలు తయారు చేస్తాం. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నాం.



– ధన్‌రాజ్‌సింగ్, శివనగర్

మట్టి గణపయ్యకు కేరాఫ్ శివనగర్

ఖిలా వరంగల్: మట్టి గణపయ్య తయారీకి శివనగర్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. కళలకు కాణాచిగా గుర్తింపు పొందిన ఓరుగల్లు నగరం శిల్ప కళా సంపద, సంస్కృతి, జానపద, చిత్ర కళాకారులకు కొదువలేదు. పూర్వీకుల సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ ఆత్మ సంతృప్తి పొందుతున్న వారిందరో ఉన్నారు. తాతల కాలంలో పంజాబ్ రాష్ట్రం నుంచి సిక్కులు వరంగల్ నగరానికి వలస వచ్చారు. శివనగర్ నాలుగు జెండాల కాలనీలో సుమారు 10 కుటుంబాలు నివాసాలు ఏర్పాటు చేసుకొని వినాయ విగ్రహాలు తయారీతో జీవనం సాగిస్తున్నారు. నాయక చవితి సందర్భంగా చేతి నిండ పనితో బిజీగా గుడుపుతున్నారు. శివనగర్ ప్రాంతానికి చెందిన అజీత్‌సింగ్, ధన్‌రాజ్ సింగ్ ఇద్దరు సోదరులు ప్రతిమల తయారీకి పేరొందిన కళాకారులు. వీరు వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని ఎస్‌బీహెచ్ బ్యాంకు పక్కన ఖాళీ స్థలంలో మట్టి వినాయకులను తయారు చేస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే విగ్రహాల తయారీకి మరింత ప్రాధాన్యతను ఇస్తామంటున్నారు. నగరంలోని మండపాలపై మట్టి విగ్రహాల ప్రతిష్ఠకు ఆధారణ తగ్గింది. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలనే ప్రజలు కోరుకుంటున్నారు. అయితే స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మట్టి విగ్రహాను కొనుగోలు చేసి ప్రజలకు పంపిణీ చేయడం వల్ల కొంత మేరకు నష్టం లేని వ్యాపారం చేసుకుంటామని తయారీ దారులు చెబుతున్నారు.

మట్టి వినాయకులే మేలు..



నిమజ్జనం అనంతరం గోదావరిలో పేరుకుపోయిన వ్యర్థాలు (ఫైల్)

కాళేశ్వరం(మంథని): గౌరీసుత..గణనాథ..విఘ్న నాయకా..బొజ్జగణపయ్య...ఇలా ఏపేరునా పిలిచిన పలికే వాడు...భక్తుల కోరిన కోర్కెలు తీర్చేవాడు ఏకదంతుడు. భక్తుల పూజలందుకొని వారు కోరిన వరాలిచ్చేందుకు వాడవాడలా ఈనెల 25న కొలువు దీరనున్నాడు. కాగా వినాయక చవితి సందర్భంగా తయారు చేసే మూషిక వాహనుడి విగ్రహాలను ఎక్కువగా రసాయనిక రంగులను వాడటంతో కాలుష్యానికి విఘాతం కలుగుతోంది. విగ్రహాల తయారీలో రసాయనాలతో కూడిన అలంకరణ కంటే మామిడి ఆకులు, పసుపు, చందనం, కుంకుమ గరికలతో అలంకరణ చేసుకోవాలి. ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారు చేసే భారీ విగ్రహాల తయారీలో జిప్సం, పాస్పరస్, సల్ఫర్, మెగ్నీషియం వంటి మూలకాలు కలుస్తాయి. దీంతో నీటిలోని చేపలు, జలరాశులు మృత్యువాత పడుతాయి. మట్టి వినాయకులను పూజించాలని అవగాహన కల్పించాలి.

మట్టి వినాయకులనే పూజించాలి..

ప్లాస్టర్ ఆఫ్ పారీస్, కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను పూజిస్తే పర్యావరణం కాలుష్యం ఏర్పడుతోంది. నీళ్లలో నిమజ్జనం చేస్తే అవి వ్యర్థాలుగా ఏర్పడి జలజీవరాశులకు ప్రమాదం పొంచి ఉంది. నవతెలంగాణ పర్యావరణ పరిరక్షణ సంస్థ తరుపున రెండేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నాం. గతేడాది నిమజ్జనం అనంతరం విగ్రహాలు మొత్తం ఘాటుపైనే పేరుకుపోయాయి.



–సూరం మహేష్‌రెడ్డి, అధ్యక్షుడు, భూపాలపల్లి

పెంబర్తిలో మట్టి గణపతుల తయారీ



మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న స్థానికులు

హసన్‌పర్తి: మండలంలోని పెంబర్తిలో మట్టివినాయక విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. పోలీసులు, జాగృతి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్, జాగృతి జిల్లా కన్వీనర్ బాలకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బండారి సుమన్, మహిళా కన్వీనర్ అనితారెడ్డి, ప్రవీణ్, రాజశేఖర్, సర్పంచ్ సారయ్య, ఎంపీటీసీ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి:
ఊర్వశి థియేటర్ – జయ జనకీ నాయక
ఆనంద్ థియేటర్ – నేనే రాజు నేనే మంత్రి

గణపురం:
శ్రీనివాస – జయ జానకీ నాయక

చెల్పూరు:
అన్నపూర్ణ – జయ జానకీ నాయక

గృహిణి ఆత్మహత్యాయత్నం

గణపురం: గణపురం మండల కేంద్రానికి చెందిన చేను రమ అనే గృహిణి మంగళ వారం అర్థరాత్రి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రమ భర్త చేను మొగిళి చెల్పూర్‌లో గ్యాస్ వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. రమ కంగన్‌హాల్ వస్తువులు విక్రయిస్తుంది. మంగళవారం రాత్రి భార్య, భర్త మధ్య ఘర్షణ చోటుకోవడంతో రమ క్షనికావేశంతో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది పక్కనే ఉన్న భర్త మొగిళి కాలిపోతున్న రమను పట్టుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. భార్య రమ 80శాతం కాలిపోగా మొగిళికి తీవ్రగాయాలయ్యాయి. ఇద్దరినీ 108వాహనంలో ఎంజీఎంకు తరలించారు. రమ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లిరూరల్: మహిళా మండల సమాఖ్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్‌ఆర్‌సీ పాలసీని అమలు చేయాలని నిరవధిక సమ్మెకు పూనుకున్నట్లు ఆ సమాఖ్య అకౌంటెంట్, రజిత, కంప్యూటర్ ఆపరేటర్ అరుణలు బుధవారం ప్రకటనలో తెలిపారు. పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని శాఖలను ఆదుకున్నట్లుగా అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్‌లకు కనీసం రూ. 18,500 వేతనాలు చెల్లించి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

ఆటల పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలి

రేగొండ: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులు నేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యే మండల స్థాయి ఖోఖో, కబడ్డీ మరియు వాలీబాల్ పోటీల్లో పాల్గొనాలని మండల విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట మండల కేంద్ర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, ఫీజికల్ డైరెక్టర్ అనిల్‌కుమార్, జోన్ సెక్రెటరీ సీహెచ్ రఘు తదితరులు ఉన్నారు.

మట్టి విగ్రహాలే మిన్న



కోల్‌బెల్ట్: కాలుష్య రహిత సమాజం కోసం మట్టి వినాయక విగ్రహాలను వాడాలని కోరుతూ భూపాలపల్లి పట్టణంలో కిడ్జి పాఠశాలకు చెందిన చిన్నారులు బుధవారం ప్రదర్శన నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు 9 వినాయక విగ్రహాలను మట్టితో తయారు చేసి అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రదర్శించారు.

హరితహారం లక్ష్యాన్ని అధిగమించాం

సింగరేణి జనరల్ మేనేజర్ కొండయ్య



మాట్లాడుతున్న జీఎం కొండయ్య

కోల్‌బెల్ట్: భూపాలపల్లి ఏరియాలో హరితహారం లక్ష్యాన్ని అధిగమించామని సింగరేణి జనరల్ మేనేజర్ పి కొండయ్య అన్నారు. బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏరియాలోని అన్ని వర్గాల సహకారంతో ఈనెల 21 వరకు పది లక్షల మొక్కలు నాటి నూరు శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని, అదనంగా మరో మూడు లక్షల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు వివరించారు. ఎస్‌ఓటూ జీఎం పద్మనాభ రెడ్డి, డిప్యూటీ సీఎంఓ మీరా కుమారి, సివిల్ ఎస్‌ఈ శివ రావు, సీనియర్ పర్సనల్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

చిట్యాల: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలని సెకండ్ ఎస్సై స్వామి అన్నారు. మండలంలోని భావుసింగ్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ ఆజ్మీరా జ్యోతి, ఉప సర్పంచ్ గుజ్జ భీంరావు, ఎంపీటీసీ శారద, వార్డుసభ్యులు, రైతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పక్వాడపై కాలనీల్లో ప్రచారం

కోల్‌బెల్ట్: భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం కోసం కాలనీలలో అధికారులు ప్రచారం చేపట్టారు. పట్టణంలోని మిలినియం క్వార్టర్స్‌లో ప్రచారం నిర్వహించి కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పర్సనల్ మేనేజర్ రాజేంద్రకుమార్ కోరారు. సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సల్ల శ్యాంసుందర్, రెడ్డిమల్ల తిరుపతి, మధార్ సాహెబ్, సేవా కార్యదర్శి పుష్పలత, సహాయ కార్యదర్శి సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డంపర్ షెడ్డును మరమ్మతు చేయాలి

కోల్‌బెల్ట్: ఏరియాలోని కేటికే ఓసీపీ వద్ద గల డంపర్ షెడ్డును మరమ్మతు చేయాలని హెచ్ఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ ఉపాధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓసీపీ వద్ద గల డంపర్ షెడ్డు వర్షం పడితే కురుస్తుందని, అక్కడ పని చేసే కార్మికులు దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు సుజేందర్, రాజయ్య, చంద్రమౌళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోల్‌బెల్ట్: గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద సీఐటీయూ నాయకులు బుధవారం వినతి పత్రాలను అందజేశారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంపేటి రాజయ్య మాట్లాడుతూ ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంస్థ సీఎండీకి స్థానిక అధికారుల ద్వారా వినతి పత్రాలను అందజేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం వెంకయ్య, మజారొద్దీన్, తోట రమేష్, రాంబాబు, రామస్వామి, రాములు, రాంచందర్, సోమన్న, సురేందర్‌రెడ్డి, రాజమల్లు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తివిద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ

కోల్‌బెల్ట్: భూపాలపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో పలు వృత్తి విద్యా కోర్సులకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని అధికార ప్రతినిధి డాక్టర్ ఎం రాజేంద్రకుమార్ వెల్లడించారు. ఏరియాలోని కార్మికుల పిల్లలు, కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ డీటీపీ కోర్సు, మోటార్ డ్రైవింగ్, మోటార్ రివైండింగ్, ఫోటోషాప్, మగ్గం వర్కులలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్, మిలినియం క్వార్టర్సలలో టైలరింగ్ 50, ఫ్యాషన్ డిజైనింగ్ 50, బ్యూటీషియన్ 40, కంప్యూటర్ డీటీపీ కోర్సు 40, ఫోటోషాప్ 40, మోటార్ రివైండింగ్ 40, మోటార్ డ్రైవింగ్ 60 మందికి శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల వారు 10వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, లోకల్ అడ్రస్ ప్రూఫ్‌లు కలిగి ఉండాలని ఈనెల 26 నుంచి ఏరియా పర్సనల్ కార్యాలయంలో దరఖాస్తులను పొంది, సెప్టెంబర్ 2 లోపు దరఖాస్తులను అందజేయాలని కోరారు. కోర్సులకు టీచర్స్‌గా పని చేసే వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పెద్దంపల్లిని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి



స్పీకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

టేకుమట్ల: మండలంలోని పంగిడిపల్లిలోని ఎస్సీకాలనీని, వెలిశాల శివారు పల్లె పెద్దంపల్లిని కలిపి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామ ప్రజలు బుధవారం స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, కలెక్టర్ ఆకునూరి మురళి, చిట్యాల ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు, టేకుమట్ల తహసీల్దార్ సంపత్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

పాఠశాలలో తనిఖీలు నిర్వహించాలి



మాట్లాడుతున్న బండం అనిల్‌రెడ్డి

భూపాలపల్లి అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని జిల్లా విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు బండం అనిల్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఇందిర భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జూపాక దిలీప్‌కుమార్, రాకేష్, వాల్మీకి, ప్రేమ్‌కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సూరినేని స్వర్ణలత, సర్పంచ్, రంగాపురం

అంశం: అభివృద్ధి పనులు



మొగుళ్లపల్లి:

ప్రశ్న: పారిశుధ్య నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలేమిటీ?

జవాబు: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సైడు కాల్వల్లో, వాటర్‌ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లిస్తున్నాం. గ్రామాల్లో చెత్తచెదారం మురికి నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: సీసీ రోడ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో జరిగిందా?

జవాబు: గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం ఇప్పటి వరకు 50 లక్షల రూపాయలు ఖర్చు చేశాం మరో కోటి రూపాయల నిధులు మంజూరు చేస్తే గ్రామంలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుంది.

ప్రశ్న: గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పరిస్థితి ఏమిటి ?

జవాబు: గ్రామంలో ఇప్పటి వరకు 10 లక్షలతో సైడు కాలువలు నిర్మించాం.మరో కోటి రూపాయల నిధులు మంజూరు చేస్తే గ్రామంలో పూర్తి స్థాయిలో సైడు కాలువలు నిర్మిస్తాం.

ప్రశ్న: తాగునీటి సమస్య ఉందా?

జవాబు: గ్రామంలో తాగునీటి సమస్య లేదు.గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నాం.

ప్రశ్న: ఓడీఎఫ్ గ్రామంగా రంగాపురం ఎంపికైంది. ఇప్పటి వరకు ఎంత శాతం మరుగుదొడ్లు పూర్తిచేశారు ?

జవాబు: రంగాపురం గ్రామంలో ఇప్పటి వరకు 1050 మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. 98 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి అయింది.

ప్రశ్న: హెల్త్‌సబ్‌సెంటర్, అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణ పనులు మధ్యలోనే అగిపోయాయి. కారణం ఏమిటి?

జవాబు: నిధులు లేకపోవడంతో హెల్త్‌సబ్‌సెంటర్, అంగన్‌వాడి కేంద్ర నిర్మాణ పనులు మధ్యలోనే అగిపోయాయి. నిధులు రాగానే పూర్తిచేస్తాం.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్ట్ నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరీ మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648δ 2) δ24688δ
3) δ26488δ 4) δ28648δ
5) δ26848δ

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question

2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.

3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.

4) If the data in both the statements I and II together are not sufficient to answer the question

5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)

I. He was born between year 2005 and 2011

II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?

I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.

II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression '$A < C \geq B = D \leq E$' is definitely true?
1) $A \leq D$ 2) $E = C$ 3) $D > C$
4) $E < B$ 5) None

24. In which of the following expressions will the expression '$L > P$' be definitely false?
1) $L > M \geq N = P$
2) $P = N \geq L > M$
3) $P \leq M \leq N < L$
4) $L > M = N \geq P$
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that '$V > Z$' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; $P = N \geq L > M$. Hence, $P > L$ is definitely true and $L > P$ is definitely false.

25) 4; $V > W \geq X > Z$. Hence, $V > Z$

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న సాక్షి ఫొటోగ్రాఫర్లు

జనగామ అర్బన్/విద్యారణ్యపురి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2016లో బెస్ట్ ఫొటోగ్రాఫర్ పోటీల్లో 'సాక్షి' ఫొటోగ్రాఫర్లకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఫొటోగ్రాఫర్లుగా అవార్డులు అందుకున్నారు. వరంగల్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్ పెద్దపల్లి వరప్రసాద్‌కు బెస్ట్ ఫొటో న్యూస్ ఫీచర్ కేటగిరిలో కన్సోలేషన్ బహుమతి అందుకోగా జనగామ జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్ గోవర్ధనం వేణుగోపాల్‌కు ఉత్తమ వార్త చిత్రంలో కన్సోలేషన్ బహుమతి అందుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూధనచారి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. కార్యక్రమంలో





స్పీకర్ సిరికొండ చేతుల మీదుగా ఉత్తమ వార్త చిత్రం అవార్డు అందుకుంటున్న జనగామ ఫొటోగ్రాఫర్ వేణుగోపాల్, బెస్ట్ ఫొటో న్యూస్ ఫీచర్ అవార్డు అందుకుంటున్న వరంగల్ ఫొటోగ్రాఫర్ వరప్రసాద్

తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి హరి, ఐజేయూ జాతీయ కార్యదర్శి దేవులపల్లి అమర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా సత్యనారాయణ

రేగొండ(భూపాలపల్లి): అవార్డీ టీచర్స్ అసోసియేషన్(ఆటా) బాధ్యులు ఇచ్చే ఆటా ఇండియా అవార్డ్స్–2017కు మండలంలోని కోనరావుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న సత్యనారాయణ ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని అమెరికాకు చెందిన తానా సహకారంతో ఈ అవార్డును అందజేస్తున్నారు. అక్టోబర్ 8న భద్రాచలంలో నిర్వహించే కార్యక్రమంలో సత్యనారాయణ ఈ అవార్డును అందుకోనున్నారు.

ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

ములుగు: ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని డీఆర్వో మోహన్‌లాల్ అన్నారు. మండలకేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య 8వ వార్షికోత్సవ సమావేశం కార్యాలయంలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. రాబోయే రెండు నెలల సమయంలో మండలాన్ని మలవిసర్జక రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య మంజూల, డీపీఎం అనిల్‌కుమార్, ఏపీఎం వేణుగోపాల్, సీసీలు మల్లాచారి, చంద్రమౌళి, సాంబయ్య, రాజమల్లు, లక్ష్మీ, కవిత, వెంకటరమణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మాదవి పాల్గొన్నారు.



మల్లయ్యపల్లి గుంతలు తవ్వి మరుగుదొడ్ల పనులను ప్రారంభిస్తున్న డీఆర్వో మోహన్‌లాల్

వెంకటాపురం(ఎం)లో..

మండలంలోని మల్లయ్యపల్లిలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా మంజూరైన మరుగుదొడ్ల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్వో మోహన్‌లాల్ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన ద్వారా అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ప్రజలు మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకు రావాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ బాలకృష్ణ , గ్రామస్తులు ఉన్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి



చల్వాయిలో ప్రచారం నిర్వహిస్తున్న మల్లయ్య

గోవిందరావుపేట: పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జయశంకర్ జిల్లా సేవాభారతి సేవా ప్రముఖ్ చల్లగురుగుల మల్లయ్య అన్నారు. మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, పస్రా గ్రామాల్లో ఆయన ఆధ్వర్యంలో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే భారీ వినాయక విగ్రహాల తయారీలో ఆకర్షణీయంగా కనిపించేందుకు విషపూరిత రసాయనాలు కలిపిన రంగులను వాడతారని తెలిపారు. ఆ వ్యర్థాలను నీటి వనరుల్లో పడేయడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు.

వనదేవతలకు మొక్కులు



సమ్మక్క గద్దె వద్ద పూజలు చేస్తున్న భక్తులు



గద్దెల నుంచి బయటకు వస్తున్న భక్తులు

ఎస్ఎస్‌తాడ్వాయి(ములుగు):

మేడారం సమ్మక్క–సారలమ్మలకు భక్తులు బుధవారం మొక్కులు చెల్లించారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ప్రైవేటు వాహనాల్లో మేడారం తరలివచ్చి అమ్మవార్ల గద్దెలపై పసుపు, కుంకుమ, ఎత్తు బంగారం(బెల్లం), చీరసారేలు, కానుకలు సమర్పించి మొక్కులు సమర్పించారు. అనంతరం భక్తులు చెట్ల కింద వంటావార్పు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. ఎండకొట్టడంతో ఆలయంలోని గ్రానైట్ బండ రాళ్లు వేడెక్కడంతో భక్తులకు కాళ్లు కాలడంతో ఉరుగులు పరుగులు పెట్టారు. అధికారులు స్పందించి ఎండ సమయంలో కాళ్లు కాలకుండా దారిలో మ్యాట్‌లు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

8వ తరగతి వరకు ఇంగ్లిష్‌లోనే బోధించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ మురళి



హాజరైన ఎంఈఓలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు

భూపాలపల్లి:

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్‌కేజీ నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలోనే బోధించాలని కలెక్టర్ ఆకునూరి మురళి ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తగ్గడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం లేకపోవడమే ఇందుకు కారణమన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేద తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇంగ్లిష్ మీడియం కోసం ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని గుర్తుచేశారు. తల్లిదండ్రుల ఫీజుల భారం తగ్గాలన్నా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలన్నా సర్కారు బడుల్లో ఇంగ్లిష్ మీడియం బోధన అందించడమే మార్గమన్నారు. అందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఇంగ్లిష్ మీడియం పాఠశాలలుగా మార్చనున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల కన్నా ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రతిభావంతులని, ఇంగ్లిష్‌లో బోధనకు భయపడకుండా సానుకూలంగా పాఠాలు బోధించడానికి అలవాటుపడాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సూచించినట్లుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో బోధించేందుకు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఎంఈఓలు అంగీకరించారు. జిల్లాకు రెగ్యులర్ డీఈఓ రానున్నందున సబ్‌కలెక్టర్ గౌతమ్‌కుమార్‌ను జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధనకు ఉపాధ్యాయులు ముందుకు రావడం విజయానికి తొలి అడుగన్నారు. సమావేశంలో డీఈఓ కార్యాలయ ఏడీ శ్రీనివాస్, ఎంఈఓలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కర్ణాకర్, రవీందర్‌రెడ్డి, రాజమల్లు, సేవానాయక్, మధు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

- ఎల్‌కేజీ నుంచే ఇంగ్లిష్ మీడియం అమలు చేయాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారిగా సబ్‌కలెక్టర్ గౌతమ్
- కలెక్టర్ ఆకునూరి మురళి

యాకన్నగూడెంలో ఘనంగా కోత్తల పండుగ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర పంచాయతీ యాకన్నగూడెంలో గిరిజనులు బుధవారం ఘనంగా కోత్తల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామ శివారుల్లో ఉన్న సమ్మక్క సారలమ్మ గుడికి వెళ్లి ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం గిరిజనులు సాంప్రదాయం ప్రకారం గ్రామంలో పండిన పంటలు అకు కూరలు, కూరగాయలను గ్రామ పెద్దలు దేవుడి వద్ద ఉంచి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ధనిశెట్టి చంద్రావు, సున్నం ఎర్రయ్య, తాటి నాగయ్య, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



గుడి వద్ద పూజలు చేస్తున్న పూజారులు



ఖనిలోని ఎస్‌సీఎంఎల్‌యూ కార్యాలయం

అంతర్గత వైరుధ్యం .. ఎన్నికలకు దూరం

అనివార్యంగా పోటీ చేయలేకపోతున్న పలు సంఘాలు

అంతర్గత వైరుధ్యాల కారణంగా సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కొన్ని కార్మిక సంఘాలు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోవాల్సి వచ్చింది. విభేదాల వల్ల కొన్ని యూనియన్లలో చీలికలు ఏర్పడ్డాయి. వేరు కుంపటిపెట్టుకున్న వాటిల్లో ఒక వర్గానికి మాత్రమే ఎన్నికల అధికారులు గుర్తింపు నివ్వడంతో.. మరో వర్గం పోటీకి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గోదావరిఖని:

ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్‌సీఎంఎల్‌యూ) కొనసాగుతోంది. గతంలో ఈ యూనియన్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.వెంకట్రావు వ్యవహరించారు. వెంకట్రావు 2016 ఆగస్టు 7న ఆ యూనియన్‌కు అధ్యక్షుడుగా ఉన్న జి.సంజీవరెడ్డిని, ప్రధాన కార్యదర్శి ఎస్.నర్సింహరెడ్డిని ఆ పదవుల నుంచి తొలగించారు. అలాగే ఆగస్టు 15న జరిగిన మరో సమావేశంలో ఇక నుంచి ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా కాకుండా స్వతంత్రంగా పనిచేస్తుందని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత 2016 ఆగస్టు 18న వెంకట్రావు ఎస్‌సీఎంఎల్‌యూను వీడి టీబీజీకేఎస్‌లో చేరారు. దీంతో ఎస్‌సీఎంఎల్ యూనియన్‌కు అధ్యక్షుడిగా పిచ్చేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా నాయిని మల్లేశ్‌ను ఎన్నుకున్నారు. కానీ ఈ కార్యవర్గం చెల్లదని ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా ఉన్న అసలైన యూనియన్ తమదేనని సంజీవరెడ్డి నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.నర్సింహారెడ్డి పేర్కొంటూ 2016 ఆగస్టు 21న జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమావేశంలో యూనియన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించిన ఐదుగురిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇలా సింగరేణిలో ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (రిజిస్టర్ నెంబర్: 2064) పేరుతో రెండు వర్గాలు పనిచేశాయి. ఇలా సాగుతున్న క్రమంలో ఈ నెల 21 సింగరేణి గుర్తింపు ఎన్నికల కోసం డిప్యూటీ సీఎల్‌సీ హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశానికి ఈ రెండు వర్గాలు హాజరయ్యాయి. కానీ ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా ఉంది తమ యూనియనే అని 1959 నుంచి పనిచేస్తున్నదని వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్‌కు పత్రాలు సమర్పించారు. సీఎల్‌సీ వాటిని పరిశీలించి ఈ నెల 22న వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి సంజీవరెడ్డి నాయకత్వంలో ఉన్న ఎస్‌సీఎంఎల్‌యూకే అవకాశం ఉందని, మిగతా వర్గానికి లేదని ఆయన తేల్చి చెపుతూ లేఖను పంపించారు.

పోటీలో చందన్న వర్గం..

ఇఫ్టూకు అనుబంధంగా ఉన్న గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (జీఎల్‌బీకేఎస్..రిజిస్టర్ నెంబర్: బీ–921)లోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. 2013లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాయల వర్గం, చంద్రన్న వర్గంగా విడిపోయింది. దీంతో దాని అనుబంధ సంఘం ఇప్పటిలోనూ రెండు వర్గాలు ఏర్పడ్డాయి. కార్యాలయాల పంచాయతీ ఏర్పడగా.. రెండు వర్గాలు కోర్టును ఆశ్రయించాయి. కాగా ప్రస్తుత ఎన్నికల సమయంలో డిప్యూటీ సీఎల్‌సీ నుంచి చంద్రన్న వర్గానికి చెందిన జీఎల్‌బీకేఎస్ వర్గానికే లేఖలు అందాయి. దీంతో ఆ వర్గం నాయకులే సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మరో వర్గానికి ఎన్నికల్లో అనివార్యంగా పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. ఇలా పలు యూనియన్లు సింగరేణిలో కీలకంగా పనిచేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఏర్పడిన వైరుధ్యాల కారణంగా ఎన్నికల్లో పోటీకి దూరంగా పరిస్థితి నెలకొంది.

ఐఎన్‌టీయూసీని ఆదరించండి

యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్


మాట్లాడుతున్న బి.జనక్‌ప్రసాద్

గోదావరిఖని: సింగరేణిలో 6వ సారి జరుగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను ఆదరించి గెలిపించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్ కోరారు. బుధవారం ఆర్జీ–1 ఏరియా వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలు ప్రస్తుతం గుర్తింపు కార్మిక సంఘం అసమర్థతో అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యంగా మైనింగ్ స్టాఫ్, క్లరికల్, ఈపీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డ్స్, ట్రేడ్స్‌మెన్లు, పారామెడికల్ సంబంధిత కార్మికులకు క్యాడర్ స్కీం అమలు చేయించలేకపోయిందన్నారు. టీబీజీకేఎస్ అవగాహన లోపంతో పారామెడికల్ సిబ్బంది నష్టపోయారని తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి నాయకత్వంలో హక్కులు సాధించేందుకు రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. అనంతరం యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహారెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షులు బడికెల రాజలింగం, ఆర్జీ రీజియన్ ప్రధాన కార్యదర్శి పి.ధర్మపురి పాల్గొన్నారు.

ఒప్పందం కాకుంటే సమ్మెకు దిగుతాం

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

శ్రీరాంపూర్: బొగ్గుగని కార్మికుల వేతనాల పెరుగుదల కోసం గురువారం ఢిల్లీలో జరిగే వేజ్‌బోర్డు చర్చల్లో ఒప్పందం జరుగకుంటే సమ్మె చేస్తామని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల రాంచీలో జరిగిన వేజ్ బోర్డు చర్చల్లో ఒప్పందం జరిగినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారని అందులో పూర్తిగా తేలలేదన్నారు. గురువారం జరిగే చర్చలే ఎంతో ప్రధానమైనవన్నారు. ఇందులో వేతన పెరుగదల 21 శాతం తగ్గకుండా, స్పెషల్ అలవెన్సు 4 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా 12.5 శాతం అండర్ గ్రౌండ్ అలవెన్సును ఏమాత్రం తగ్గించినా ఊరుకోమన్నారు. అన్ని అలవెన్సుల్లో 21 శాతం పెరుగదల కనిపించాలని డిమాండ్ చేశారు. అలాగైతేనే ఒప్పందం చేసుకుంటామని లేకుంటే సమ్మెకు దిగుతామన్నారు. శ్రీరాంపూర్‌లో అధికారులు టీబీజీకేఎస్‌కు భయపడి పని చేస్తున్నారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలు పోవడానికి, గోల్డెన్‌హ్యాండ్ షేక్‌తో వేలాది మంది ఉద్యోగులను వదిలి వెళ్లడానికి, డిస్మిస్ కావడానికి ఏఐటీయూసీ యూనియన్ కారణం అన్నారు. ఆయూనియన్‌కు ఓటేస్తే ఓటు మురిగిపోతుందన్నారు. ఈ ఎన్నికలతో కార్మికుల జీవితాలు ముడిపడి ఉన్నాయన్నారు. ఈ సారి హెచ్‌ఎంఎస్‌ను ఆదరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ బ్రాంచీ సెక్రెటరీ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్, తిరుపతిగౌడ్, నాయకులు తిప్పారపు సారయ్య, కొండేటి శ్రీనివాస్, నర్సింగ్‌రావు, కాల్వ శ్రీనివాస్, అశోక్, మల్లయ్య, బానయ్యలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ -ఐఎన్‌టీయూసీ దోస్తీ?

26న హైదరాబాద్‌లో రెండు సంఘాల నేతల భేటీ

గోదావరిఖని/కోల్‌బెల్ట్(భూపాలపల్లి): సింగరేణిలో అక్టోబర్ 5వ తేదీన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కార్మిక సంఘాలు పొత్తులపై దృష్టి సారించాయి. ఈ ఎన్నికల్లో కీలక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కలిసి పోటీ చేసేందుకు అంతర్గతంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే పూర్తిస్థాయిలో ఒక అవగాహనకు వచ్చేందుకు ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఈ రెండు సంఘాలకు చెందిన నాయకులు భేటీ కానున్నట్లు సమాచారం. సింగరేణిలో 1998లో మొదటి సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించింది. రెండో సారి, నాల్గవ సారి కూడా ఏఐటీయూసీ గెలుపొందింది. ఐదో దఫా 2012లో జరిగిన ఎన్నికల్లో టీబీజీకేఎస్ విజయం సాధించగా.. ఈ సారి ఎలాగైన విజయం సాధించాలనే లక్ష్యంతో ఏఐటీయూసీ ముందుకు సాగుతున్నది. అందులో భాగంగానే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లు ఒకే గొడుగు కిందకు వచ్చేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

స్టార్ గుర్తుపై పోటీ..

ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న జి.సంజీవరెడ్డి జాతీయ స్థాయిలో కీలకంగా పనిచేస్తున్నారు. కార్మికు సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఇతర యూనియన్లను కలుపుకుని ముందుకు సాగుతున్నారు. ఈ తరుణంలో గతంలో సంజీవరెడ్డి సీపీఐకి చెందిన పార్లమెంట్ సభ్యుడు, ఏఐటీయూసీ జాతీయ నాయకులు గురుదాస్ దాస్‌గుప్తాతో ఐక్యంగా పనిచేసే విషయమై చర్చించినట్లు యూనియన్ శ్రేణులు చెబుతున్నాయి. దానికొనసాగింపుగా సింగరేణిలో కూడా ప్రస్తుత గుర్తింపు ఎన్నికల్లో ఈ రెండు కలిసి పోటీ చేస్తే మేలు జరుగుతుందనే అభిప్రాయానికి నాయకులు వచ్చినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లకు చెందిన ముఖ్య నాయకులు భేటీ కానున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో గెలిస్తే రెండు యూనియన్లు సగం సగం పదవులు తీసుకుంటారా ? లేక ఏఐటీయూసీకి 60 శాతం, ఐఎన్‌టీయూసీకి 40 శాతం పదవులు అప్పగిస్తారా? అనేది ఈ భేటీలో చర్చకు రానున్నట్లు తెలిసింది. అలాగే ఏఐటీయూసీకి చెందిన చుక్క (స్టార్) గుర్తుపై పోటీ చేయనుండగా....ఇందుకు ఐఎన్‌టీయూసీ నాయకత్వం కూడా సమ్మతించినట్లు సమాచారం. మొత్తంమీద సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కలిసి పోటీ చేయడం ఖాయమనే సంకేతాలు రెండు యూనియన్లలోని కిందిస్థాయి క్యాడర్‌కు చేరగా...వారు కూడా ఈ కలయికపై సానుకూలంగా ఉన్నట్లు తెలిసింది.

కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చాలి

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి


గని అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చకుండా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తే ఒప్పుకునేది లేదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లు, ఓసీపీలపై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరంచి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొగ్గు పరిశ్రమలో 2017 జూన్ 18, 19, 20 తేదీల్లో ఇచ్చిన సమ్మె నోటీసు సందర్భంగా చర్చ జరిగిన సమయంలో కేంద్ర ప్రభుత్వం, బొగ్గు పరిశ్రమల యాజమాన్యం రెండు నెలల్లో 10వ వేతన ఒప్పందం చేసుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. కానీ వేతన ఒప్పందంపై జరుగుతున్న చర్చల్లో కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ బోర్డు డైరెక్టర్లు జోక్యం చేసుకొని జీతాలు, అలవెన్స్‌లపై నిరంతరం ఒత్తిడి తీసుకురావడంతో ప్రతిష్టంభన ఏర్పడిందన్నారు. దీనిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా బుధవారం నిరసన తెలిపామన్నారు. వేతన ఒప్పందం ఆలస్యంపై కార్మికులలో పెరుగుతున్న అసహనం తీవ్ర పోరాటాలకు దారితీయక ముందే ఒప్పందం పూర్తి చేయాలని కోరారు. అనంతరం గనుల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, తోట నరహరిరావు, ఎ.మచ్చయ్య, కె.గంగారావు, కె.రాజ్‌కుమార్, వంగల రాములు, కె.సత్తయ్య, ఎ.మహేష్ పాల్గొన్నారు.

మురుగునీటిని తొలగించాలి



కాటారం: మండల కేంద్రంలోని అయ్యప్ప కాలనీ ఇళ్ల మధ్యలో పెద్ద ఎత్తున మురుగునీరు నిలిచి ప్రధాన రహదారిపైకి వస్తోంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు వ్యాప్తి చెంది వ్యాధుల భారిన పడుతున్నాం. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

–అయ్యప్ప కాలనీవాసులు

వాట్సప్ చేయండి.. మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాళేశ్వరం: కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలోని 12 గ్రామాలకు గురువారం ఉదయం 9గం.ల నుంచి మధ్యాహ్నం 3గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కాటారం ఏడీ సంతర్‌రావు తెలిపారు. కాళేశ్వరం పరిధిలో కన్నెపల్లి పంప్‌హౌజ్ వద్ద 33కేవీ లైన్ మరమ్మత్తులు జరుగుతున్నందున విద్యుత్ అంతరాయం కలుగనుందని ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పహాణీ ప్యూరిఫికేషన్ గ్రామసభలు

కాటారం: మండలంలోని మేడిపల్లి, పోతులవాయి గ్రామాల్లో బుధవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పహాణీ ప్యూరిఫికేషన్ గ్రామసభలు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా గ్రామంలోని భూముల వివరాలు, సాగు చేస్తున్న వారి వివరాలను సదరు వీఆర్వోలు సేకరించారు. ఆ వివరాల ఆధారంగా గ్రామసభ నిర్వహించి పలు సవరణలు చేశారు. తహసీల్దార్ శ్రీనివాసచార్య మాట్లాడుతూ గ్రామంలోని భూ వివరాలకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే సవరించడం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, భూయజమానులు ఈ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీఆర్వో సందీప్, రాజబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

'భూమి శిస్తును వసూలు చేయాలి'

కాళేశ్వరం: రాష్ట్ర ప్రభుత్వం గత 20 సంవత్సరాలుగా భూమి శిస్తు వసూలు చేయడం లేదని ప్రస్తుతం భూముల లెక్కలు పక్కాగా చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నందున భూమిశిస్తును వసూలు చేసి నిరుపేద రైతుల భూములు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి గుడాల శ్రీనివాస్ కోరారు. గ్రామాల్లో ఉండే పెద్ద మనుషులు తమ భూములను రెవెన్యూ కిందిస్థాయి అధికారులకు డబ్బులు ఇచ్చి రికార్డులు మాయం చేసి ఆన్‌లైన్, పహాణీల్లో పేర్లు మార్చుకుంటున్నారని ఆరోపించారు. నిరుపేద మధ్యతరగతి రైతులు భూమి శిస్తు కట్టలేని స్థితిలో ఉండడం వల్ల తమ భూములకు చెందిన రికార్డులు మాయం చేసినా వారికి తెలియడం లేదని అన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

కంప్యూటర్ విద్య కలేనా..?

- నిరూపయోగంగా మారిన కంప్యూటర్లు
- ఆందోళనలో విద్యార్థులు

మల్హర్:

ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం సక్సెస్ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను అందించాలనే లక్ష్యంతో తలపెట్టిన కార్యక్రమం కలగానే మిగిలిపోతోంది. ఉపాధ్యాయులు లేక కంప్యూటర్లు తుప్పు పట్టి పోతున్నాయి. ఈ పరిణామాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో కంప్యూటర్ విద్య తమకు ఎలా అందుతుందని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలోని సక్సెస్ పాఠశాలల్లో ప్రభుత్వం 2002లో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టింది. ఈ పథకానికి కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి పాఠశాలకు 11 కంప్యూటర్లను, వాటికి సంబంధించిన పరికరాలను అందించింది. మొదట్లో కంప్యూటర్ విద్యా బోధన బాధ్యతను నిట్ సంస్థకు అప్పగించింది. తరువాతి కాలంలో విద్యా బోధకులు తమకు చెల్లిస్తున్న వేతానాన్ని పెంచాలని 2008లో నిట్ సంస్థపై ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు వారి వేతనం రూ.3100లకు పెంచారు. మళ్లీ 2011లో కంప్యూటర్ నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం ఐఇజీ సంస్థకు అప్పగించింది. ఈ సంస్థ బోధకుల వేతనాలను రూ.1900లకు కుదించింది. దీనికి తోడు కంప్యూటర్ నిర్వహణకు అవసరమైన సాఫ్ట్‌వేర్ సైతం సక్రమంగా అందజేయక పోవడం, పాఠశాలల్లో ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించక పోవడంతో కంప్యూటర్ ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. అన్ని కష్టాల నడుమ కంప్యూటర్ బోధకులు తక్కువ వేతనానికి కూడా తరగతులు నిర్వహించే వారు. సంస్థల కాంట్రాక్ట్ మగియండంతో నిర్వహణ బాధ్యతను ఎవరికీ అప్పగించకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా అవి మూలకు చేరుకున్నాయి. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ విద్య సంవత్సరంలోనైనా కంప్యూటర్ విద్యను పేద విద్యార్థులకు అందించాలని పలువురు కోరుతున్నారు.



పాఠశాలలో నిరూపయోగంగా ఉన్న కంప్యూటర్లు

పంపిణీకి సిద్ధంగా మట్టి గణపతులు

- టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంతోషం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విగ్రహాల తయారీ



పంపిణీకి సిద్ధంగగా ఉన్న మట్టి వినాయకులు

కాటారం:

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల ఏర్పాటును ప్రోత్సహిస్తూ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోషం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తయారు చేయించిన మట్టి వినాయకులు మండల కేంద్రంలో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. సుమారు వెయ్యి మట్టి వినాయకులను ఇప్పటికే తయారు చేశారు. వినాయక చవితికి ముందస్తుగా మండల కేంద్రంలో గురువారం నుంచి ఈ వినాయకులను పంపిణీ చేయనున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రతీ ఏడాది మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మట్టి గణపతులపై అవగాహన..

మహదేవపూర్: మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలో బుధవారం మట్టి వినాయకులపై అవగాహన కల్పించారు. నవతెలంగాణ పర్యావరణ పరిరక్షణ సమితి జయశంకర్ జిల్లా అధ్యక్షుడు సూరం మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ ఎర్రయ్య, ఎంపీటీసీ రత్నాకర్, హెచ్ఎం సంపత్‌రావు, ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కులవృత్తులను ప్రోత్సహించాలి



మల్హర్: నానాటికీ అణగారి పోతున్న ,ఉనికిని కోల్పోతున్న కుల వృత్తులను గుర్తించి అదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. సమాజంలో అనేక కుల వృత్తులు నేడు కనిపించకుండా పోయాయి. వాటిని కాపాడాల్సిన భాధ్యత తను పాలకులే తీసుకోవాలి. లేకపోతే బతుకులు భారంగా మారుతాయి.

–సంపూర్ణం, తాడిచర్ల, మల్హర్

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో

కాటారం: విశ్వకర్మల జాతి గౌరవాన్ని భంగపర్చేలా శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, మాతా ఈశ్వరీదేవిపై టీవీ9లో వెలిప్రేమ పేరిట తప్పుడు కార్యక్రమాన్ని ప్రసారం చేయడాన్ని ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలో విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్, పలిమెల మండలాలకు చెందిన విశ్వబ్రహ్మణులు టీవీ9 చానెల్‌కు వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానందంచారి మాట్లాడుతూ టీవీ9 సీఈఓపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు వంగల దేవేంద్రాచారి, విశ్వకర్మ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బెజ్జంకి ప్రభాకరాచారి, నాయకులు కబ్బా సత్యనారాయణ, వెంకన్నచారి, స్వామిచారి, బ్రహ్మచారి, జనార్ధన్‌చారి, సంతోష్‌చారి, శ్రీనివాస్‌చారి, నితిన్‌చారి, మురహరిచారి, రవీందర్‌చారి, సమ్మయ్యచారి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సంఘం నాయకులు



మన కాటారం

సాక్షి జయశంకర్
గురువారం | ఆగస్టు | 24 | 2017

న్యూస్ బాక్స్

'బలవంతపు భూసేకరణ చట్ట విరుద్ధం'

మల్హర్: రైతుల వద్ద నుండి ప్రాజెక్టుల పేరిట బలవంతపు భూసేకరణ చేయడం చట్ట విరుద్ధమని జయశంకర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల కోసం పోలీస్ అధికారులతో బెదిరించి నిర్వాసితుల వద్ద నుంచి భూసేకరణ చేయడం సరైంది కాదని ఆయన విమర్శించారు.

పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

మహాముత్తారం: మండలంలో గత నాలుగు రోజులుగా కురిసిన వర్షానికి వివిధ గ్రామాల్లో రైతులు వేసిన పత్తి పంటలు దెబ్బతిన్నాయి. వాటిని వ్యవసాయ అధికారులు సర్వే చేసి వర్షానికి దెబ్బతిన్న పత్తిచేలను పరిశీలించి నష్టపరిహారం అందించాలని మీనాజిపేట మాజీ సర్పంచ్ ఓలపు శంకర్‌పటేల్ కోరారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మల్హర్: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో జెడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు కళ్యాణ లక్ష్మీ చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 51వేల చొప్పున తాడిచర్లలో ముగ్గురికి, రుద్రారంలో-1, ఎడ్లపల్లి-1, వల్లేకుంటలో-1 చొప్పున ముగ్గురు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమౌళిగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

మహాముత్తారం: తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని 20 మండలాల్లోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న 38 మందిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారు. అందులో మహాముత్తారం మండలానికి చెందిన బోజ్యానాయక్, హరినాయక్, రాజునాయక్, కిషన్‌నాయక్ ఉన్నారు. వారిని జిల్లా కేంద్రంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీ సీతారాంనాయక్ సత్కరించారు. తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాందాస్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు సక్రునాయక్ పాల్గొన్నారు.

కాళేశ్వరాలయంలో కొత్త సీసీ కెమెరాలు

కాళేశ్వరం: పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలోని రాజగోపురంపై జూన్ 20న పిడుగు పడి సీసీ కెమెరాలు పూర్తిగా చెడిపోయిన విషయం తెలిసిందే. బుధవారం కాళేశ్వరాలయంలో కొత్తగా 16 సీసీ కెమెరాలు అమర్చుతున్నట్లు ఈఓ బుర్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ప్రధానాలయం, రాజగోపురం, గర్భగుడి, శుభానందదేవి ఆలయం, శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయం, సరస్వతీ ఆలయంలో 16 సీసీ కెమెరాలు అమర్చడానికి కేబుల్‌ను ఆయా ఆలయాలకు ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల పనితీరును ఈఓ కార్యాలయం నుంచి ఆపరేటింగ్ చేస్తూ సిబ్బంది, అర్చకులను పర్యవేక్షించనున్నట్లు ఈఓ తెలిపారు.

మరమ్మతుకు నోచుకోని చేతిపంపు



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ఎస్సీ కాలనీలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన చేతి పంపు చెడిపోయి నెలలు గడుస్తున్నా మరమ్మతుకు నోచుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు మొర పెట్టుకుంటున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న బోజనం చేసిన తరువాత తాగునీరు కోసం గ్రామంలోకి రావలసి వస్తుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. దాహంతో విద్యార్థులు అల్లాడుతున్నట్లు వారు తెలిపారు. పాఠశాలలో సుమారు 15 మంది విద్యార్థులు ఉండగా, దాని పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో 11మంది చిన్నారులు ఉన్నారు. వీరందరికీ నీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులు మొరపెట్టుకుంటున్నారు. సంబంధిత అధికారులు, పంచాయతీ పాలక వర్గం స్పందించి చేతి పంపును బాగు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణుల ధర్నా

నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాటారం: కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాంతాల్లో నిర్మిస్తున్న బ్యారేజ్ నిర్మాణాలపై పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రైతులు, భూనిర్వాసితులతో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణకు నిర్వాసితులకు మద్దతుగా హాజరైన మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డి. శ్రీధర్‌బాబును పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. కాటారం-భూపాలపల్లి ప్రధాన రహదారిపై అంబేద్కర్ చౌక్ వద్ద బైఠాయించి ధర్నా చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ భూ నిర్వాసితులకు న్యాయం చేయకుండా అధికార బలంతో ప్రభుత్వం భూములు లాక్కోవాలని చూస్తుందని విమర్శించారు. పోలీసులు ఆందోళనకారులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమింపజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తెప్పెల దేవేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్వరరావు, సర్పంచ్‌లు కారెంగల తిరుపతిగౌడ్, ఎంపీటీసీ కోసరి భాస్కర్, నాయకులు బండి రమేశ్, కొట్టె ప్రభాకర్, రామిళ్ల కిరణ్, మంత్రి నరేశ్, అంగజాల అశోక్, బాంపెల్లి రాజేందర్, బొడ్డు మల్లయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌లో..

మల్హర్: కాళేశ్వరం మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ నేపథ్యంలో మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, రైతుల అరెస్టుకు నిరసనగా కొయ్యూర్‌లో ప్రధాన రహదారిపై బుధవారం కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఎంపీపీ ఇసనపు రవి, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, ఎసీసెల్ మండల అధ్యక్షుడు ఇనుముల సతీష్, నాయకులు గడ్డం లక్ష్మయ్య, జంగిడి శ్రీనివాస్, సమ్మిరెడ్డి, పాల్గొన్నారు.

'అరెస్టు అప్రజాస్వామికం'

మహాముత్తారం: మాజీమంత్రి శ్రీధర్‌బాబుతో పాటు రైతులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మహాముత్తారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు లింగమల్ల దుర్గయ్య అన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులను, రైతు ప్రతినిధులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండల కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో విమర్శించారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు రైతులను అరెస్టు చేసి దాడిచేసిన పోలీసులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ తిరుపతి, నాయకులు వామన్‌రావు, రాణీబాయి, గీతాబాయి తదితరులున్నారు.

వైద్యం అందక పాడిగేదె మృతి

మహదేవపూర్: మహదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం పాడిగేదె ఆస్పత్రిలోనే మరణించింది. మండల కేంద్రానికి చెందిన కారెంగుల సూరయ్య అనే రైతు తన పాడిగేదె నెమరు వేయడం లేదని ఆస్పత్రికి తీసుకెళ్లగా పశువైద్యుడితో పాటు సిబ్బంది ఎవరూ లేకపోవడంతో వైద్యం అందక అక్కడే మరణించింది. పశువైద్యులు, సిబ్బంది గత కొన్ని రోజులుగా విధులకు హాజరుకావడం లేదని రైతులు ఆరోపించారు. పాడిగేదె యజమాని సూరయ్య మాట్లాడుతూ.. సుమారు రూ.30 వేలు విలువ చేసే పాడిగేదేను చికిత్స చేయించేందుకు పశువైద్యశాల తీసుకువెళ్లగా ఒక్కరు కూడా లేకపోవడంతో చేసేదిలేక ఆస్పత్రిలోనే వదిలివేశామని అన్నారు. విధులకు డుమ్మాకొట్టిన పశువైద్యాధికారి, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మృతి చెందిన పాడిగేదె

క్రీడలు మానసిక వికాసానికి తోడ్పడుతాయి

జెడ్పీటీసీ సభ్యుడు గోనె శ్రీనివాసరావు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ

మల్హర్: క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడుతాయని జెడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో చివరి రోజు నిర్వహించిన కబడ్డీ, ఖోఖో మండల స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడారు. ఎంఈఓ రమేష్, ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పీఈటీలు శ్రీనివాస్, రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన పాఠశాల క్రీడలు..

మహదేవపూర్: గత రెండు రోజులుగా మహదేవపూర్ క్రీడామైదానంలో నిర్వహించిన పాఠశాల క్రీడలు బుధవారం ముగిశాయి. మంగళవారం బాలికలకు, బుధవారం బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జోనల్ క్రీడలకు ఎంపిక చేశారు. రెండు విభాగాల్లో 180 మంది క్రీడాకారులను ఎంపిక చేశామని స్పోర్ట్స్ మాస్టర్ రాజయ్య తెలిపారు. ముగింపు కార్యక్రమంలో ఎంపీపీ వసంత, జెడ్పీటీసీ హసీనాభాను, సర్పంచ్ రాజబాపు, ఇంచార్జ్ ఎంఈఓ విజయమోహన్, హెచ్‌ఎంలు భారతీ, శ్రీనివాస్, వేణుకుమార్, పీడీలు రాజయ్య, విజయ్‌కుమార్, పీఈటీ రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపణీ

మహదేవపూర్: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం మహదేవపూర్ సింగిల్‌విండో కార్యాలయంలో టీఆర్‌ఎస్ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మహదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పేరాల వైకుంఠానికి రూ.5000, పేరాల రవీందర్‌రావుకు రూ.6500, అంబాల శ్రీదేవికి రూ.13,500, బొమ్మాపూర్ గ్రామానికి చెందిన రోజాకు రూ.19,000లు, మహదేవపూర్‌కు చెందిన చలివేంద్రం రాజేష్‌కు రూ.8000, అరుణకు రూ. 23,000ల చెక్కులను సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీపతి బాపు, జెడ్పీటీసీ హసీనాభాను, సర్పంచ్ కేశవరావు, జాగృతి మహేష్, మధు, పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రాజమౌళిగౌడ్, తహసీల్దార్, మల్హర్
అంశం: జెన్‌కో నిర్వాసితులకు పరిహారం



మల్హర్:

ప్రశ్న: తాడిచర్ల జెన్‌కో ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితుల వద్ద నుంచి ఎన్ని ఎకరాలు సేకరించారు?

జవాబు: తాడిచర్ల జెన్‌కో ప్రాజెక్టు కింద 2300 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూములను, కాపురంలో 65, తాడిచర్ల ఎస్సీకాలనీలో 43 ఇండ్లను నిర్వాసితుల వద్ద నుంచి సేకరించాం.

ప్రశ్న: ఎన్ని ఎకరాలకు పరిహారం అందించారు?

జవాబు: ఇప్పటి వరకు 1800 ఎకరాల భూములకు, 43 తాడిచర్ల ఎస్సీ కాలనీలోని ఇండ్లకు పరిహారం అందించాం.

ప్రశ్న: పరిహారం అందని నిర్వాసితులకు ఎప్పుడు ఇస్తారు?

జవాబు: ప్రస్తుతం పరిహారం చెల్లింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతుంది. ఇప్పటి వరకు పరిహారం అందని నిర్వాసితులకు త్వరలోనే అందిస్తాం

ప్రశ్న: ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు స్థలాన్ని ఎక్కడ కేటాయిస్తున్నారు?

జవాబు: తాడిచర్ల, కాపురం గ్రామంలోని ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు తాడిచర్ల గ్యాస్ గోదాం పక్కన ఉన్న 11 ఎకరాల 20 గుంటల భూములను సేకరించాం. వారికి హద్దులు చూపి స్థలాన్ని కేటాయిస్తాం.

ప్రమాదకరంగా గుంతలు



ములుగు రూరల్ : ములుగు నుంచి గోవిందరావుపేటకు వెళ్లే రహదారిపై లింగపూర్ రోడ్డు వద్ద భారీ గుంతలు ఏర్పడ్డాయి. గుంతల కారణంగా పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రిపూట ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలి. **–పంపిన వారు సతీష్‌రెడ్డి, చల్వాయి**

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9959916565

ఇంత నిర్లక్ష్యమా..!

- కందకాలు తీశారు..వదిలేశారు
- మలుపుల వద్ద ప్రమాదకరంగా గుంతలు
- వాహనదారులకు తప్పని ఇక్కట్లు



కందకంలో పడి మృతిచెందిన పాడి గేదె



మలుపు వద్ద పోసిన మట్టి కుప్ప

ఎస్ఎస్ తాడ్వాయి: కేబుల్ వేయడానికి తవ్విన కందకాలు పశువుల పాలిట శాపంగా మారాయి. సదరు కాంట్రాక్టర్ తవ్వి పూడ్చకుండా ఉంచడంతో నిత్యం పశువులతో పాటు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం ఇది..మేడారం నుంచి తాడ్వాయి వరకు జియో ఇంటర్నెట్ సేవలను అందించేందుకు సంబంధిత కాంట్రాక్టర్ మేడారం నుంచి తాడ్వాయి వరకు రోడ్డు పక్క నుంచి కందకాలు తవ్వించి కేబుల్ వైరు అమర్చారు. కొన్ని చోట్ల అక్కడక్కడ తవ్విన కందకాలను పూడ్చకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో సమీప అడవి ప్రాంతంలోకి మేత కోసం వెళ్లిన పశువులు కందకాల్లో పడి మృతి చెందుతున్నాయి. ఇటీవలన మేడారం సమీపంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన అక్కినపల్లి సమ్మయ్యకు చెందిన పాడి గేదె, మరొక్కరికి చెందిన పశువులు కందకంలో పడి మృతి చెందాయి. మృతి చెందిన పాడి గేదెల విలువ ఒక్కోదానికి రూ. 50 వేలకు పైగా ఉంటుందని బాధితులు వాపోతున్నారు. జియో అధికారులు తవ్విన కందకాలు పశువులకు ప్రాణాలకు శాపంగా మారాయని పశువుల యజమానులు ఆందోళన చెందుతున్నారు.

–ప్రమాదకరంగా మట్టికుప్పలు

మేడారం రోడ్డు మార్గంలో మలుపుల వద్ద పోసిన మట్టి కుప్పలు వాహనాలకు ప్రమాదకరంగా మారింది. కందకాల కోసం తవ్విని మట్టిని మూలమలుపుల వద్ద రోడ్డుపై పోశారు. పగలు, రాత్రి వేళల్లో భద్రాచలం, ఖమ్మం, వాజేడు ప్రాంతాల నుంచి భక్తులు ప్రైవేట్ వాహనాల్లో మేడారం సమ్మక్క–సారలమ్మలను దర్శించుకునేందుకు తాడ్వాయి మీదుగా మేడారం వెళ్తుంటారు. మలుపుల వద్ద పోసిన మట్టి వర్షానికి తడవడంతో వాహనాలు అదుపుతప్పి కింద పడిపోతున్నాయి. భక్తుల వాహనాలు రోడ్డు దిగిపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. మట్టికుప్పలను తొలగించడంతోపాటు కందకాలను పూడ్చి వేసేందుకు చర్యలు తీసుకోవాలని పశువుల యాజమానులు, వాహనదారులు కోరుతున్నారు.

ఐకమత్యంతో పార్టీని బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జెట్టి సోమయ్య

గోవిందరావుపేట: కార్యకర్తలంతా కలిసి పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాలని టీఆర్ఎస్ మండల కార్యదర్శి, చల్వాయి ఇన్‌చార్జి జెట్టి సోమయ్య అన్నారు. మండలంలోని చల్వాయిలో దర్శనాల సంజీవ అధ్యక్షతన జరిగిన టీఆర్ఎస్ గ్రామ నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు గూడూరు సదాశివరెడ్డి, మండల ప్రచార కార్యదర్శి బొనసాగని సారయ్యగౌడ్, నాయకులు అడ్డగట్ల రాజు, వెంకన్న, రమేష్, అప్పని లక్ష్మీనారాయణ, రేండ్ల శ్రీనివాస్, దాసరి జాన్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల తయారీ



మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న దృశ్యం

ఏటూరునాగారం : ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో వాతావరణం కాలుష్యం అవుతోంది. గణపతి విగ్రహాలను నిమజ్జనం చెరువులు, నదులు కలుషితమై మానవాళికి ముప్పు వాటిల్లుతుందని ఉవ్వేత్తున జరుగుతున్న ప్రచారంతో మట్టి వినాయకులకు ఆధరణ రాను రాను పెరిగిపోతుంది. మట్టి వినాయకులను పలు సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు చేసి ప్రజలకు ఉచితంగానే పంపిణీ కార్యక్రమాలను చేపడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లికి చెందిన యర్రారపు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మండల కేంద్రానికి చేరుకొని మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఈ నెల 25న గణపతి ఉత్సవాలు ఉండడంతో మట్టి విగ్రహాలను తయారు చేసే కాంట్రాక్టును శ్రీనివాస్‌కు అప్పగించారు. దీంతో రెండు రోజుల నుంచి సుమారు 500ల విగ్రహాలను తయారు చేశారు. వీటిని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తయారు చేయిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఆర్డర్ ఇస్తే మట్టి విగ్రహాలను తయారు చేసి ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ఫోన్‌లో ఆర్డర్ ఇస్తే చేసి ఇస్తానని సాక్షికి తెలిపారు. ఆయనతోపాటు శ్రీనివాస్ భార్య, ఉమాదేవి, సోదరుడు తయారీలో నిమగ్నమయ్యారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

వెంకటాపురం(ఎం): మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన లచ్చమ్మ(55) అనారోగ్యంతో మృతి చెందగా టీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కురెళ్లి రమణాచారి, ఎంపీటీసీ సభ్యురాలు గాజుల సుమలత–శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు మామిడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహేందర్, భద్రయ్య, రమేష్, సంపత్, ఎల్లయ్య, అనిల్, రాజ్‌కుమార్, భాస్కర్, చరణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



కబడ్డీ ఆడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు

ఏటూరునాగారం : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ వలియాబీ, ఎంపీపీ మెహరున్నీసా అన్నారు. మండలంలోని చిన్నబోయినపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్రీడాపోటీలు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు జరిగాయి. అండర్ 14, 17 ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జెడ్పీటీసీ, ఎంపీపీ ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలతో మానిసికోల్లాసం పెరుగుతుందన్నారు. తహసీల్దార్ నరేందర్, సర్పంచ్ నల్లబోయిన నాగార్జున, హెడ్మాస్టర్ సారంగపాణి, పీఈటీ రమేష్, శ్యామలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచారం

ములుగు: సివిల్ ఆస్పత్రిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఓపీ సేవలుంటాయి. ఎమర్జెన్సీ, ప్రసూతి 24గంటల వైద్య సదుపాయం ఉంటుంది. వార్డు డ్యూటీలో ఇద్దరు, ఓపాలో నలుగురు స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉంటారు.

గ్యాస్ సమాచారం: హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు గురువారం నియోజకవర్గంలోని ములుగు, వెంకటాపురం, గణపురం, గోవిందరావుపేట, తాడ్వాయిలోని గ్రామాల్లో గ్యాస్ సరఫరా ఉంటుంది. ఆన్‌లైన్ బుకింగ్ కోసం 966023456గల నెంబర్‌లో సంప్రదించాలి. ఇతర సమస్యలు ఉంటే కార్యాలయంలో సంప్రదించాలి.

లోకల్ వాయిస్

విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి



ఏటూరునాగారం: ఇందిర జల ప్రభ కింద మంజూరు చేసిన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. బోర్లు మంజూరు చేశారు కానీ కరెంటు లేక నిరుపయోగంగా ఉన్నాయి. రైతులు సాగు నీటి కోసం వేసుకున్న బోర్లుకు కరెంట్ లేదని ఐటీడీఏ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. కరెంట్ కనెక్షన్ ఇప్పించాలి.
–కృష్ణారావు, కన్నాయిగూడెం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో





జయజానకీ నాయక
తిరుమల కళామందిర్ (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30

జయజానకీ నాయక
మేయర్ రంగా (పస్రా)
11.30, 2.30, 6.30, 9.30

గౌతమ్‌నంద
వెంకటేశ్వర (ఏటూర్‌నాగారం)
11.30, 2.30, 6.30, 9.30

విద్యార్థులకు డీవార్మింగ్ టాబ్లెట్లు

వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు పాఠశాలలో బుధవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో డీ వార్మింగ్ టాబ్లెట్లను వేశారు. రాష్ట్ర టీం సభ్యులు అనిల్, ప్రదీప్‌ల సమక్షంలో హెల్త్‌సూపర్ వైజర్ కోటి రెడ్డి దగ్గర ఉండి ఈ మాత్రలను విద్యార్థులతో మింగించారు.

పత్తి పంటను పరిశీలించిన ఏఈఓ

ములుగు: అధికారుల సూచనలు పాటించి పత్తి పంటను కాపాడుకోవాలని ఏఈఓ సంతోష్ తెలిపారు. మండలంలోని మాధవరావుపల్లి సమీపంలో మహిళా రైతు సభావట్ శారద కౌలు తీసుకొని నాలుగు ఎకరాల పత్తి సాగు చేస్తుంది. ఇటీవల వరుసగా మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో సుమారు 90శాతం మేర చెట్లు వడలిపోయాయి. అధికారులు ఏఓ బొంతల రవి ఆధ్వర్యంలో పంటను పరిశీలించి నమూనాలు సేకరించారు. పై మందుగా 19–19–19 మందును. కార్బండజీమ్ మందును పిచికారీ చేసిన వారం రోజుల్లో పంట కుదురుకోకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

వసూళ్లపై విచారణ చేపట్టాలి

వెంకటాపురం(కె): మండల పరిధిలోని మరికాల పంచాయతీలో నిర్వహించిన అక్రమ వసూళ్లపై విచారణ చేపట్టాలని కోరుతూ బుధవారం బెస్తగూడెం, వాడగూడెం గ్రామస్తులు కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ పాలకుర్తి భిక్షంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరికాల పంచాయతీలోని ఇసుక రీచ్ నుంచి పంచాయతీ పేరుతో లారీకి 100, ట్రాక్టర్‌కు 200 చొప్పున వసూళ్లు చేశారని ఆరోపించారు. ఈ వసూళ్లపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిడెం మోహనరావు, సయ్యద్, హమీద్, శివ పాల్గొన్నారు.

నియామకాలపై విచారణ జరిపించాలి

మంగపేట: ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సి) ఐసీయూ విభాగంలో జరిగిన నియామకాలపై వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ తక్షణమే విచారణ జరిపించాలని తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన ఆసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల మొదటి వారంలో ఐసీయూ విభాగంలో స్టాఫ్‌నర్సు, ల్యాబ్ టెక్నీషియన్, సెక్యూరిటీ గార్డు నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. సమావేశంలో యలగొండ రవివర్మ, జబ్బ ప్రణేష్, సున్నం రాబాబు, జబ్బ కరుణాకర్, తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.



900 మీటర్లు 9 నిమిషాలు

ములుగు : మండలంలోని తోపుకుంటను మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులు వాహనదారుల పాలిట శాపంగా మారింది. కాంట్రాక్టర్ కట్ట అభివృద్ధి పనులను మధ్యలోనే నిలిపి వేశారు. మట్టి కారణంగా వర్షాలకు పూర్తిగా గుంతలమయంగా మారింది. 900 మీటర్ల మేర ఉన్న కట్టపై ప్రయాణించడానికి తొమ్మిది నిమిషాలకు పైగా సమయం పడుతుందని వాహనదారులు వాపోతున్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

మంగపేట: గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని జెడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం అన్నారు. మండలంలోని అకినేపల్లి మల్లారంలో టీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు రాజమళ్ల సుకుమార్ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి హాజరైన వైకుంఠం మాట్లాడారు. సమావేశంలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, మండల నాయకులు శేషగిరిరావు, తాటి కృష్ణ, బోడ రమణయ్య, దూళిపాల సుబ్బారావు, సాంబశివరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ వైకుంఠం

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



ములుగు: పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై వెంకటేశ్



వాజేడు : కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్సై

ములుగు: మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని ములుగు ఎస్సై ఓదెల వెంకటేశ్ సూచించారు. . తెలంగాణ జాగృతి యువత విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాలను పూజిద్దాం–పర్యావరణాన్ని కాపాడుదాం అనే కరపత్రాలను ఆయన మండలకేంద్రంలో ఆవిష్కరించారు. పీఏసీఎస్ చైర్మెన్ కిషన్, టీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, జాగృతి యువత కన్వీనర్ తిరుపతిపాల్గొన్నారు. వాజేడులో..

వాజేడు(భద్రాచలం): వినాయక చవితి నవ రాత్రుల సందర్భంగా నిర్వాహకులు నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలను తీసుకుంటామని వాజేడు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు. వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక నవరాత్రులను జరిపించ తల పెట్టిన కమిటీల సభ్యులను స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు. సూచనలకు విరుద్ధంగా ఎలంటి కార్య క్రమాలు జరిగినా చట్ట ప్రకారం చర్యలను తీసుకుంటామని తెలిపారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

వెంకటాపురం(కె): విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం జరుగుతుందని వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ జజ్జెరి నారాయణమ్మ తహసీల్దార్ పాలకుర్తి భిక్షంలు తెలిపారు. మండల కేంద్రంలోని చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఆటల పోటీలను వారు ప్రారంభించారు. అండర్ 14, 17 సంవత్సరాల విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను డివిజన్ స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఏంఈఓ వీరభద్రరావు తెలిపారు. పాఠశాల హెచ్ఎం సరస్వతి ఉన్నారు.



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

పీఆర్‌టీయూ మండల కమిటీ

మంగపేట: టీఎస్ పీఆర్‌టీయూ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు అన్నం మహేందర్, దూల కుమారస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల్లో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా చింత లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా చందా భద్రయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా పెట్రం సుధాకర్, మహిళా ఉపాధ్యక్షురాలుగా పొదెం మేనక, కార్యదర్శిగా గద్దల నర్సింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షుడు మండల రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని పీఆర్‌టీయూ సంఘ సభ్యులు పాల్గొన్నారన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఓడవాడలో సీసీ రోడ్డు పనులను బుధవారం సర్పంచ్ రూన్సీరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ. 4 లక్షలతో ఓడవాడలో సీసీ రోడ్డు పనులు చేపట్టామని తెలిపారు. 1వ వార్డు సభ్యుడు తోగరి నర్సింహులు, గ్రామస్తులు పెద్దబోయిన నర్సింహరావు, రవిబాబు, పానెం సమ్మయ్య పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి

ఏటూరునాగారం: మండలంలోని భక్తులు మట్టి వినాయకుడి విగ్రహాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రాజు ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఈ నెల 25 వినాయక చవితి సందర్భంగా ఉదయం 5 గంటలకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచితంగా మట్టితో తయారు చేసిన వినాయకుడి విగ్రహాలను భక్తులకు అందజేస్తామన్నారు. సమావేశంలో నాయకులు సిరిపురం చంద్రశేఖర్, గంజి రమేష్, గంజి దామోదర్, బచ్చు సతీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములకు హద్దులు

ఎస్ఎస్ తాడ్వాయి: ములుగు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ పొదెం లక్ష్మయ్య మండలంలోని మేడారం, ఊరట్టంలోని ప్రభుత్వ భూములను బుధవారం పరిశీలించారు. ఊరట్టంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను కొనుగోలు చేసినా ఆక్రమించుకున్నా ఆ భూములు ఎప్పటికైనా ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయని తహసీల్దార్ సూచించారు. ఆయన వెంట వీఆర్వో బొప్ప సమ్మయ్య ఉన్నారు.



హద్దులు పరిశీలిస్తున్న తహసీల్దార్

ఇంటర్వ్యూ



ఎ.ప్రవీణ
అంశం : ఐటీడీఏ పనులు
ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ డీఈఈ

ఏటూరునాగారం :

ప్రశ్న: గిరిజనులకు ఎలాంటి భవనాన్ని ఏర్పాటు చేస్తున్నారు?

జవాబు: గిరిజనుల కోసం మండల కేంద్రంలో రూ. 1 కోటితో గిరిజన భవన్ నిర్మిస్తున్నాం. ప్రస్తుతం లెంటల్ లెవల్‌కు వచ్చాయి.

ప్రశ్న: విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

జవాబు: గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణం కోసం రూ. 50 లక్షలు టీఎస్‌పీ నిధులు వెచ్చించి భవన నిర్మాణం చేపట్టాం. ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయి.

ప్రశ్న: రోడ్ల నిర్మాణాలు ఎక్కడ జరుగుతున్నాయి ?

జవాబు: ఏటూరునాగారం డిగ్రీ కళాశాల నుంచి తుపాకులగూడెం వెళ్లే మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం మెటల్ వర్క్ పూర్తయింది. త్వరలోనే బీటీ నిర్మిస్తాం. అలాగే మండలంలోని చిన్నబోయినపల్లి నుంచి పెద్దవెంకటాపురం వెళ్లే 1.20 కిలో మీటర్ల రోడ్డు పనులు జరుగుతున్నాయి.